నేడు షర్మిల ఏలూరు రాక



ఏలూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): పీసీసీ అధ్యక్షు రాలు వైఎస్ షర్మిల ఏలూరు జిల్లా పర్యటనకు శుక్రవారం రానున్నారు. విజయవాడ నుంచి రోడ్డు మార్గాన ఏలూరుకు చేరుకుంటారు. కలపర్రు టోల్ గేట్ వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో ఆమెకు ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు.ఏలూరు అగ్రహారం లోని నేరేళ్ల రాజా కల్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు జిల్లా ముఖ్యనేతల సమావేశంలో పాల్గొంటారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌కు వివిధ కమిటీలను, మండల కాంగ్రెస్ అధ్యక్షులను ఇటీవల నియమించారు. పార్టీని జిల్లాలో మరింత బలోపేతం చేయడానికి ఆమె పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. గత నెలలో తడిచిన ధాన్యం కొను గోలు చేయాలని పాలగూడెంలో చేపట్టే ఆందోళనలో పాల్గొవాల్సి ఉన్నప్పటికీ అప్పటికే తడిచిన ధాన్యం కొనుగోలు చేసేయడంతో ఆమె పర్యటన రద్దయ్యింది.



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి, కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్పీ కేపీఎస్ కిషోర్, జేసీ ధాత్రిరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, అధికారులు

డ్రగ్స్ వద్దు..ఆరోగ్యం ముద్దు

ఏలూరు క్రైం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి):నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పోలీస్, ఎక్సైజ్ రెవెన్యూ తదితర శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గంజాయి, మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడ నుంచి ఫైర్ స్టేషన్ మీదుగా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఫైర్ స్టేషన్ సెంటర్లో మానవహారాన్ని చేపట్టి డ్రగ్స్ రహిత జిల్లాగా ఏలూరును నిలుపుతామని ప్రతిజ్ఞ నిర్వహించారు. కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 12 గంజాయి హాట్‌స్పాట్స్‌ను గుర్తించి ఆ ప్రాంతంలో అవగాహన కార్యక్రమాలు, విజుబుల్ పోలీసింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ మాట్లాడుతూ డ్రగ్స్ అక్రమ రవాణా దారులపై ఇప్పటికే జిల్లాలో 12 కేసులు నమోదు చేసి 43 మంది ముద్దాయిలను అరెస్ట్ చేశామన్నారు. సుమారు రూ.45.49 లక్షల విలువైన 500 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, 10 వాహనాలను సీజ్ చేశామన్నారు. ఎవరైనా డ్రగ్స్ అమ్మకాలు జరిపితే 1972, 14446 టోల్ ఫ్రీ నంబర్లకు లేదా డయల్ 112కు వాట్సప్ నంబర్ 95503 51100కి సమాచారం అందించాలన్నారు జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరు నియోజక వర్గాన్ని డ్రగ్స్ రహిత నియోజకవర్గంగా ఆదర్శవంతంగా నిలుపుతామన్నారు. జేసీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. ఏఎస్పీ సూర్యచంద్రరావు, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనరు శ్రీలత, ఆర్డీవో అచ్యుత అంబరీష్, డీఎస్పీ శ్రావణ్‌కుమార్, డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్‌సతీష్‌కుమార్, సెట్‌వెల్ సీఈవో ప్రభాకరరావు, రెడ్‌క్రాస్ ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో విషాదం



- తెలంగాణలో రోడ్డు ప్రమాదం..
- ఆలమూరు ఎస్‌ఐ అశోక్ సహా కానిస్టేబుల్ దుర్మరణం..
- గంజాయి కేసులో నిందితులను పట్టుకునేందుకు ప్రయాణం
- కారును ఢీకొట్టిన లారీ
- నరసాపురంలో అంత్యక్రియలు

నరసాపురం/ఆలమూరు/కోదాడ, జూన్ 26(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో విషాదం చోటు చేసుకుంది. గంజాయి కేసులో నిందితులను పట్టుకునేందుకు ఆలమూరు ఎస్ఐ ముద్దాల అశోక్ (46) తన టీమ్‌తో హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. తెలంగాణలోని కోదాడ సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ ఎస్.బ్లెసన్‌జీవన్ (32) సహా దుర్మరణం పాలయ్యారు. మరో ఇద్దరు గాయపడ్డారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురానికి చెందిన అశోక్ విధి నిర్వహణలో మంచి పేరుంది. డ్రగ్స్‌తో యువత పెడదారి పట్టకుండా వారికి అవగాహన కల్పించేవారు. ఎన్నో క్లిష్టమైన కేసులను చాకచక్యంగా పరిష్కరించారు. ఎప్పుడూ చిరు నవ్వుతో అందరిని పలకరించేవారు. గురువారం సాయంత్రం నరసాపురంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన భౌతికకాయానికి నివాళులర్పించే సమయంలో పలువురు భావోద్వేగానికి గురయ్యారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన పోలీసులు అశోక్ అంతిమయాత్రలో పాల్గొన్నారు. 7లో..



- నరసాపురంలో అశోక్ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ నయీం అస్మి



- ఘటనా స్థలంలో ఎస్ఐ మృతదేహాన్ని కారు నుంచి బయటకు తీస్తున్న పోలీసులు

డేంజర్‌లో డిగ్రీ!

విద్యార్థులు రాక కళాశాలలు విలవిల

- సంప్రదాయ డిగ్రీల కంటే వృత్తి విద్యపైనే ఆసక్తి
- ఉమ్మడి జిల్లాలో 82 కళాశాలల్లో 25 శాతం కంటే తక్కువ అడ్మిషన్లు
- నోటీసులు జారీ చేస్తున్న ఉన్నత విద్యా మండలి
- ఇప్పటికి మొదలు కాని అడ్మిషన్లు.. ఆందోళనలో యాజమాన్యాలు

జిల్లాలోని పేరు మోసిన ఓ డిగ్రీ కళాశాలలలో 15 ఏళ్ల క్రితం రెండు వేలకుపైగా విద్యార్థులు చదివేవారు. అక్కడ సీటు కావాలంటే మంచి మార్కులు రావాలి. లేదంటే రికమండేషన్ ఉండాలి. ఫీజు సంగతి సరేసరి. అంత డిమాండ్ వుండేది. కాని, ఇప్పుడా కళాశాలలో విద్యార్థుల సంఖ్య 500లోపే. అడ్మిషన్స్ కోసం విద్యార్థులను ఆకర్షించేందుకు జాబ్‌మేళాలు, ప్రత్యేక క్యాంపెయిన్‌లు చేయాల్సిన పరిస్థితి. ఇదే పరిస్థితే ఉమ్మడి పశ్చిమలో చాలా కాలేజీల్లో నెలకొంది.



(తాడేపల్లిగూడెం రూరల్-ఆంధ్రజ్యోతి):

తాజాగా రాష్ట్ర ప్రభుత్వం 25 శాతంకంటే తక్కువ అడ్మిషన్స్ వున్న కళాశాలలపై దృష్టి సారించింది. రాబోయే రోజుల్లో పలు ఆంక్షలు విధించేందుకు ఆ తరహా కళాశాలల జాబితాను సిద్ధం చేసింది. వీటికి ఉన్నత విద్యామండలి నోటీసులు జారీ చేసింది. ప్రత్యేక కమిటీ ముందు హాజరై వివరణ ఇవ్వాలని అందులో సూచించింది. ఈ ప్రక్రియ ముగిసిన తర్వాత వాటి అనుమతులపై స్పష్టత వస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా 4.55 లక్షల సీట్లు వుంటే ఇందులో 39 శాతం కూడా భర్తీ కావడం లేదు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే డిగ్రీ కళాశాలలు డేంజర్ జోన్‌లో ఉన్నాయి. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వృత్తి నైపుణ్య కోర్సుల వైపు మొగ్గ చూపడం, డిగ్రీ కోర్సులపై అయిష్టత వ్యక్తం చేయడంతో డిగ్రీ చదువులు ప్రశ్నార్థకంగా మారాయి. ఆచార్య నన్నయ్య యూనివర్శిటీ పరిధిలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా 208 కళాశాలలు ఉన్నాయి. వీటిలో అత్యధిక కళాశాలల్లో అడ్మిషన్స్‌లు లేక విలవిల్లాడుతున్నాయి. వీటి నిర్వాహకులు, యాజమాన్యాలు అడ్మిషన్స్ కోసం ఆశగా ఎదురుచూడటం, క్యాంపెయిన్లు, జాబ్ మేళాలు నిర్వహిస్తున్నాయి. అయినప్పటికి ఆశించినంత ఫలితాలు ఉండడం లేదు.

ఇది ఇబ్బందికరమైన విషయమే



విద్య వ్యాపారమైన సమయంలో ఈ తరహా ఆంక్షలు కోర్సుల ఉనికికే ప్రశ్నార్థకంగా మారుతుంది. గతంలో డిగ్రీ కోర్సులకు ఉండే క్రేజ్ ఇంతా అంతా కాదు. ఈ తరహా నిబంధనలు పెట్టడం సమంజసం కాదు. ప్రభుత్వం డిగ్రీ కోర్సుల ప్రాధాన్యత పెంచే విధంగా చేస్తే బాగుంటుంది. గతంలో ఏ యూనివర్శిటీ పరిధిలో కళాశాలలైనా వరుసగా మూడేళ్లపాటు జీరో అడ్మిషన్స్ ఉంటే వాటి అనుమతులు రద్దయ్యేవి. కానీ ప్రస్తుతం ప్రభుత్వ జీవో ప్రకారం 25 శాతంకంటే తక్కువ అడ్మిషన్స్ ఉండే కళాశాలల, గ్రూపుల రద్దు కోసం నోటీసులు ఇస్తాననడం సర్వత్రా కళాశాలల్లో భయాందోళనలు రేకెత్తుతున్నాయి.

- మద్దాల రామకృష్ణ, వైఎస్ఆర్, బీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, తాడేపల్లిగూడెం



- ఇతర కోర్సుల వైపే మొగ్గు

తమ పిల్లలు మంచి ఉద్యోగం సాధించి, జీవితంలో స్థిరపడాలని అనుకునేవారు ఎక్కువగా ఇంజనీరింగ్, వృత్తి నైపుణ్య కోర్సులవైపే ఆకర్షితులవుతున్నారు. ఇంటర్‌లో సీఈసీ వంటి కోర్సులు తీసుకుని, ఇతర వృత్తి నైపుణ్య కోర్సుల్లో చేరేందుకు అవకాశం లేని విద్యార్థులే డిగ్రీలో చేరుతున్నారు. దీంతో ప్లస్ 2 తర్వాత ఆర్ట్స్ చదివే వారు కనిపించడం లేదు. ఒకవేల అలాంటి వారు ఉన్నా చులకనగా చూసే పరిస్థితి కనిపిస్తోంది. దీంతో డిగ్రీ కళాశాలలు అడ్మిషన్స్ లేక వెలవెలపోతున్నాయి.

డేంజర్‌లో 82 కళాశాలలు

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 208 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 82 కళాశాలల్లో ఏదో ఒక కోర్సులో కాని, మొత్తం కోర్సుల్లో 25 శాతంకంటే తక్కువ అడ్మిషన్స్ ఉన్నట్లు విద్యాశాఖ ఉన్నతాధికారులు గుర్తించారు. 25శాతం కంటే తక్కువగా అడ్మిషన్స్ ఉన్న కళాశాలల అనుమతి రద్దు చేసే దిశగా ప్రభుత్వం యోచిస్తోంది. ఈ తరుణంలో నిర్వాహకులు అడ్మిషన్స్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఏడాది అడ్మిషన్స్ ఇంకా మొదలు కాకపోవడంతో కళాశాలల అనుమతులు పొందాలంటే ఆయా కోర్సుల్లో 25 శాతం మంది విద్యార్థులు చేరాల్సిన పరిస్థితి. డిగ్రీ చదవాలనుకున్న

(మిగతా 8వ పేజీలో)

జోరుగా వర్షాలు

ఏలూరుసిటీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వర్షాలు కొట్టికురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా వర్షాల ప్రభావం పెరిగింది. గత 24 గంటల్లో జిల్లాలో అత్యధికంగా జీలుగుమిల్లి మండలంలో 89.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో సరాసరి వర్షపాతం 23.3 మిల్లీమీటర్లుగా నమోదైంది. పోలవరం 53.6, టి.నరసాపురంలో 51.2, కామవరపుకోట 48.2, జంగారెడ్డిగూడెం 47.4, చింతలపూడి 40.2, కొయ్యలగూడెం 35.2, బుట్టాయిగూడెం 31.2, ద్వారకాతిరుమల 30, ఉంగుటూరు 25.6, నిడమర్రు 20.2, పెదవేగి 17.8, ఏలూరు రూరల్ 17, లింగపాలెం 16.4, నూజివీడు 16.2, ఏలూరు అర్బన్ 16.2, ముసునూరు 12.4, కుక్కునూరు 12.2, పెదపాడు 11.4, దెందులూరు 11.4, భీమడోలు 9.2, ఆగిరిపల్లి 8.6, మండవల్లి 8.2, కైకలూరు 6.8, కలిదిండి 5.2, ముదినేపల్లి 5, చాట్రాయి 4.8, మి.మీ వర్షపాతాలు నమోదయ్యాయి.

అభివృద్ధే లక్ష్యంగా పాలన

మంత్రి పార్థసారథి

■ లోపలి పేజీలో..

భర్తను అరెస్ట్ చేయాలని.. భార్య ఆత్మహత్యాయత్నం



నూజివీడు పెద్ద చెరువు చిన్న కళంగి వాగును ఆక్రమించి పూడ్చిన దృశ్యం

దర్జాగా పూడ్చేస్తున్నారు!



- నూజివీడులో చిన్నకళంగి వాగు పూడ్చివేత
- కొందరు అధికార పార్టీ నాయకుల దూకుడు
- రూ.కోట్ల విలువ చేసే భూమిపై కన్ను

(నూజివీడు - ఆంధ్రజ్యోతి)

నూజివీడు పెద్ద చెరువు చిన్న కళంగి వాగు ఆక్రమణ కోరల్లో చిక్కుకుంది. నూజివీడు బైపాస్ పక్కనే భూముల ధరలు కోట్లల్లో పలకడంతో పెద్ద చెరువు చిన్న కళంగి వాగుపై అక్రమార్కుల దృష్టి పడింది. దీంతో చిన్నకళంగి వాగును ఆక్రమించిన అధికార పార్టీకి చెందిన కొందరు పెద్ద చెరువు మట్టిని మెరకగా తొలి బహిరంగంగా ఆక్రమించుకుంటున్నారు. దాదాపు 20 మీటర్లు వెడల్పు ఉండే ఈ వాగును యథేచ్ఛగా ఆక్రమించుకుంటున్న సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు ఆవైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.నూజివీడులోని చిన్న కళంగి నుంచి పోతురెడ్డిపల్లి రోడ్డు వరకు వెళ్లే ఈ వాగు వర్షాకాలంలో చిన్న కళంగి నుంచి వచ్చే వరదను తరలిస్తుంది. అయితే గతేడాది భారీ వర్షాలకు పెద్ద చెరువు కట్టకు మూడు చోట్ల భారీ గండ్లు పడడంతో చెరువు నీటి ప్రవాహంతో వెలమపేట కొంత భాగం ముంపునకు గురైంది. ఈ నేపథ్యంలో వెలమపేట వైపు ఉన్న చిన్న కళంగిని పూడ్చివేయాలని వాదనను కొందరు అధికార పార్టీ నాయకులు లేవనెత్తారు. చిన్న కళంగిని పూడ్చి వేయడం ద్వారా వాగును ఆక్రమించుకోవాలనే ఆలోచనతోనే ఈ వాదనకు దిగారని, ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం వాగును పూడ్చి ఆక్రమించుకోవడమేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఆక్రమణల వల్ల నూజివీడు బైపాస్‌కు ఇరువైపులా ఉన్న పంట పొలాలు నీట మునిగి తీవ్ర నష్టం ఎదుర్కొవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులు ఈ ఆక్రమణలపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

అఖండ గోదావరి పరవళ్లు!

పట్టాలెక్కిన పర్యాటక ప్రాజెక్టు.. రాజమహేంద్రవరంలో డిప్యూటీ సీఎం పవన్, కేంద్ర మంత్రి షెకావత్ శంకుస్థాపన

రాజమహేంద్రవరం సిటీ/పాలకోడేరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి):అఖండ గోదావరి ప్రాజెక్టు పదేళ్లకు పట్టాలెక్కింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో హేవలాక్ బ్రిడ్జిపై అది చేస్తాం.. ఇది చేస్తాం అంటూ ఊరించి ఉసూరుమనిపించారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదికి రూ.94.44 కోట్లతో చేపట్టనున్న అఖండ గోదావరి ప్రాజెక్టుకు గురువారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి శంకుస్థాపన చేశారు. డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా హేవలాక్ బ్రిడ్జి, పుష్కర ఘాట్, కడియం నర్సరీలు, నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయం, గోదావరి కాలువ సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్ర మంత్రి షెకావత్ మాట్లాడుతూ అఖండ గోదావరి ప్రాజెక్టు దేశంలోనే ప్రఖ్యాత టూరిజం స్పాట్ అవుతుందన్నారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి చేస్తున్నామన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరం తూర్పు పర్యాటకానికి సింహద్వారమన్నారు. అటువంటి నగర వైభవాన్ని ప్రపంచవ్యాప్తం చేసేలా ఈ ప్రాజెక్టు తీసుకురావడం శుభపరిణామన్నారు. రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ మ్యూజియానికి జ్ఞానానంద పేరు !

బొమ్మూరు సైన్స్ మ్యూజియానికి శ్రీ స్వామి జ్ఞానానంద పేరు పరిగణనలో ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కేంద్ర మంత్రి షెకావత్‌తో కలిసి ఆయన గురువారం సైన్స్ మ్యూజియం ప్రారంభించారు. నీటి వనరుల గ్యాలరీ, ఫన్‌ఫర్ సైన్స్ గ్యాలరీ, తారా మండలం, ఇన్నోవేషన్ హబ్, 75 ఏళ్లలో సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్, యాక్టివిటీ హాల్ తదితర విశేషాలను 45 నిమిషాలపాటు తిలకించారు. పాలకోడేరు మండలం గొరగనమూడిలో జన్మించి భౌతికశాస్త్రంలో ఎన్నో అద్భుతమైన ఆవిష్కరణలు చేసి అత్యున్నత పురస్కారాలు అందుకొన్న భౌతిక శాస్త్రవేత్త శ్రీ స్వామి జ్ఞానానంద పేరును ఈ కేంద్రానికి పెట్టడానికి పరిగణనలో ఉందని పవన్ చెప్పారు. ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, బుచ్చయ్యచౌదరి, మద్దిపాటి వెంకట్రాజు, బొలిశెట్టి శ్రీనివాస్, చిర్రి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి షెకావత్, చిత్రంలో మంత్రులు పవన్, నిమ్మల

ఎవరీ జ్ఞానానంద



స్వామి జ్ఞానానంద 1896 డిసెంబరు 5న గొరగనమూడిలో జన్మించారు. తత్వవేత్తగా, అణుశాస్త్రవేత్తగా విశ్వవ్యాప్తంగా ఖ్యాతి గడించారు. ఆయన అసలు పేరు లక్ష్మీనరసింహరాజు. 1917లో ఇల్లు విడిచి పెట్టారు. అనేక ప్రాంతాల్లో తిరిగి యోగాభ్యాసం, ఆధ్యాత్మిక సాధన చేశారు. గణితం, భౌతిక శాస్త్రాల్లో పీహెచ్‌డీ పట్టాలు పొందారు. 1927లో జర్మనీ వెళ్లి అక్కడవిజ్ఞాన శాస్త్రవేత్తగా పేరు తెచ్చుకున్నారు. పరమాణు భౌతికశాస్త్రంలో పరిశోధనలు చేశారు. విదేశీ యూనివర్శిటీల నుంచి అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు. అప్పటి ప్రధాని నెహ్రూ కోరిక మేరకు స్వదేశానికి వచ్చి ఢిల్లీలోని జాతీయ భౌతిక ప్రయోగశాలలో పరమాణు శాస్త్ర ఎలక్ట్రానిక్స్ విభాగంలో సీనియర్ సైంటిఫిక్ అధికారిగా సేవలందించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలో న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగాన్ని స్థాపించారు. శేష జీవితాన్ని హిమాలయాల్లో గడిపి 1969లో కన్నుమూశారు. స్వామి జ్ఞానానంద పేరు మీద ఆయన సోదరుని కుమారుడు భూపతిరాజు రామరాజు, కృష్ణవర్మరాజు (మిగతా 8వ పేజీలో)

పరిశ్రమించే వారికి ఏపీఎస్ఎఫ్‌సీ రుణాలు

- అవగాహన సదస్సులో బ్రాంచి మేనేజర్ అపర్ణ



ఏలూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): పరిశ్రమించే వారికి రాష్ట్ర ఆర్థిక విత్త సంస్థ (ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్) నుంచి రుణాలను అందిస్తున్నామని, నూతన పరిశ్రమల స్థాపించేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ఏపీఎస్ఎఫ్‌సీ జిల్లా బ్రాంచి మేనేజర్ డి.అపర్ణ సూచించారు. ఏలూరు పరిశ్రమల కేంద్రం అధికారులతో కలిసి జీఎం కార్యాలయంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అపర్ణ మాట్లాడుతూ రూ.10 లక్షల నుంచి రూ.20 కోట్లు వరకు తమ సంస్థ పరిశ్రమలశాఖతో అనుసంధానమై నూతన పరిశ్రమలు స్థాపించే వారితో పాటు సేవారంగంలోని వారికి రుణాలను అందిస్తున్నామన్నారు. వివరాలకు కలెక్టరేట్ సమీపంలో ఎస్‌బీఐ బ్యాంకు దగ్గర ఉన్న తమ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

58 మంది గైర్హాజరు

ఏలూరు అర్బన్,జూన్ 26(ఆంధ్రజ్యోతి):మెగా డీఎస్సీ ఆన్‌లైన్ పరీక్షల్లో భాగంగా గురువారం ఉదయం షిఫ్టులో జరిగిన పరీక్షకు 300 మందికి 277 మంది, మధ్యాహ్నం షిఫ్టులో జరిగిన పరీక్షకు 307 మందికి 272 మంది అభ్యర్థులు హాజర య్యారని డీఈవో వెంకటలక్ష్మమ్మ తెలిపారు. మొత్తం మీద 58 మంది గైర్హాజరయ్యారు.

నేటి నుంచి జగన్నాథ రథోత్సవాలు


రథోత్సవానికి సిద్ధమవుతున్న రథం

ద్వారకాతిరుమల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): చరిత్ర కల్గిన లక్ష్మీపురం సంతాన వేణుగోపాల జగన్నాథ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం నుంచి జగన్నాథుని రథోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏటా ఒడిశాలోని పూరీ క్షేత్రంలో చేసినట్టుగానే ఇక్కడ ద్వారకాతిరుమల దేవస్థానం ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తోంది. పూరీ క్షేత్రం నుంచి తెచ్చిన సుభద్ర, బలభద్ర, జగన్నాథుల దారు విగ్రహాలు ఉత్సవ క్రతువులో ప్రధాన ఆకర్షణగా నిలువనున్నాయి. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయం, పరిసరాలను విద్యుత్ దీపాలతో సుందరీకరిస్తున్నారు. ఈనెల 27న రథ వాహనంపై స్వామివారు లక్ష్మీపురం ఆలయం నుంచి సాయంత్రం 5గంటలకు శ్రీవారి క్షేత్రానికి ఊరేగింపుగా వస్తారు. అలాగే ఉత్సవాల ముగింపు రోజైన వచ్చేనెల 6 న ఆలయం నుంచి సమీప గ్రామమైన తిమ్మాపురానికి సాయంత్రం 5గంటలకు రథయాత్రగా వెళ్లనున్నారు.

లక్ష్మీపురం వేణుగోపాలస్వామి ఆలయంలో ఏర్పాట్లు

దశావతారాలు ఇలా ...

రథోత్సవాలను పురస్కరించుకుని ఈ సారి దశావతార అలంకరణ వినూత్నంగా చేయనున్నారు. ఆలయ ప్రాంగణంలోని యాగ శాలలో జగన్నాథస్వామి రోజుకో ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమీయనున్నారు. 27న మత్స్యావతారం 28న కూర్మ, 29న వరాహ, 30న నృశింహ, వచ్చేనెల 1న వామన, 2న పరశురామ, 3న రామ, 4న కృష్ణ, 5న కల్కి, 6న వెంకటేశ్వరస్వామి అవతారంలో దర్శనమిస్తారు. భక్తులు తరలిరావాలని ఆలయ ఈవో ఎన్వీ సత్యన్నారాయణమూర్తి కోరారు.

క్షేత్రచరిత్ర ఇదీ..

ఒకే ఆలయగోపుర గర్భగుడిలో వేంకటేశ్వరస్వామి, అమ్మవార్లతో పాటు జగన్నాథస్వామి, బలరామ, సుభద్రదేవుల సన్నిధి, ఆళ్వారుల సన్నిధి, సంతాన వేణుగోపాలస్వామి సన్నిధి ఉండటం ఈ ఆలయ ప్రత్యేకత. పచ్చదనంతో పాటు ఆహ్లాదాన్నిచ్చే ఆలయ పరిసరాలు భక్తులను ఆహ్లాదపరుస్తాయి. శ్రీవారి క్షేత్రానికి 2 కి.మీ దూరంలో ఉన్న ఈ ఆలయాన్ని శతాబ్దన్నర క్రితం ఒడిశా రాష్ట్రానికి చెందిన మంత్రరత్నం అమ్మాజీ తన ఇలవేల్పు శ్రీనివాసుని ఆలయాన్ని నిర్మించారు. ఆమె పూరీ మఠాధిపతి కావడంతో జగన్నాథస్వామిని ప్రతిష్ఠించారు. కాలక్రమేణా ఆలయం శిథిలావస్థకు చేరడంతో 1992లో శ్రీవారి దేవస్థానం దత్తత తీసుకుని జీర్ణోద్ధరణ జరిపి ప్రతీఏటా ఉత్సవాలను నిర్వహిస్తోంది.




మట్టగుంటలో రొయ్యల వ్యర్థ రవాణా పాయింట్ వద్ద బ్లీచింగ్ చల్లిస్తున్న అధికారులు

రొయ్యల వ్యర్థాలను రవాణా చేస్తే కఠిన చర్యలు

కలిదిండి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): పండుగప్ప చెరువులకు ఆహారంగా రొయ్యల వ్యర్థాలను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఫిషరీష్ ఏడి రాజ్ కుమార్ హెచ్చరించారు. ఆంధ్రజ్యోతిలో గురువారం ప్రచురితమైన 'యథేచ్ఛగా రొయ్యల వ్యర్థాల రవాణా' శీర్షిక కథనానికి ఫిషరీష్, రెవెన్యూ అధికారులు స్పందించారు. మట్టగుంటలో రొయ్యల వ్యర్థాలను రవాణా చేస్తున్న పాయింట్ వద్దకు అధికారులు వెళ్లి పరిశీలించారు. తీవ్ర దుర్వాసన వెదజల్లటంతో బ్లీచింగ్ చల్లించారు. ఇకపై రొయ్యల వ్యర్థాలను రవాణా చేస్తే వ్యాన్లను సీజ్ చేసి పోలీసులకు అప్పగిస్తామని తెలిపారు.


చాట్రాయిలో వరినాట్లు వేస్తున్న బెంగాల్ కూలీలు

బెంగాల్ కూలీలతో వరినాట్లు

చాట్రాయి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం చాట్రాయి గ్రామ పరిధిలో బెంగాల్ కూలీలు వరినాట్లు వేస్తున్నారు. చాట్రాయిలో బోర్ల కింద ఖరీఫ్ వరినాట్లు గురువారం మొదలయ్యాయి. కొన్నేళ్ల నుంచి ఖరీఫ్ సీజన్‌లో సుమారు 100 నుంచి 150 మంది బెంగాల్ కూలీలు మండలానికి వచ్చి వరినాట్లు వేస్తున్నారు. గ్రామాల్లో కూలీల సంఖ్య బాగా తగ్గిపోవడం వల్ల రైతులు బెంగాల్ కూలీలతో నాట్లు వేయించుకుంటున్నారు. తాళ్ళతో వరసలు పట్టి వరి నాట్లు వేస్తుండటం వల్ల నారు తక్కువ పడుతున్నదని, ఎరువులు పురుగు మందులు చల్లటానికి అనుకూలంగా ఉంటున్నదని దోమపోటు తగ్గిందని రైతులు చెపుతున్నారు. దాదాపు రైతులందరూ బెంగాల్ కూలీలతో నాట్లు వేయించటానికి ఆసక్తి చూపిస్తున్నారు. బెంగాల్ కూలీలు ఉదయం 6 గంటలకు పనిలో దిగి సాయంత్రం 6 గంటల వరకు నాట్లు వేస్తున్నారు. 11 మంది జట్టు రోజుకు 2.5 ఎకరాలు నాట్లు వేస్తున్నారని అదే మన కూలీలు 11 మంది రోజుకు ఎకరం మించి నాట్లు వేయలేరని రైతులు చెపుతున్నారు.

ఆక్వా ఉక్కిరి బిక్కిరి

వాతావరణ మార్పులతో చేప,రొయ్య రైతులు విలవిల

ఆక్సిజన్ అందక చెరువుల్లో తేలుతున్న చేపలు

పెట్టుబడులు రావంటూ రైతుల ఆందోళన

కలిదిండి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో వాతావరణంలో మార్పులతో చెరువుల్లో చేపలు ఆక్సిజన్ అందక విలవిలాడు తున్నాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నాలుగు రోజులుగా ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు పడటంతో చెరువుల్లో నీరు చల్లబడి ఆక్సిజన్ కొరత ఏర్పడి చేపలు నీటిపై తేలాడుతున్నాయి. అంతేకాక పలు గ్రామాల్లో చెరువుల్లో చేపలు మృత్యువాత పడుతున్నాయి. కొండంగి గ్రామంలో ఓ రైతుకి చెందిన 60 ఎకరాల చెరువులో ఆక్సిజన్ లోపించి రూ.1.20 కోట్ల విలువ గల చేపలు చనిపోయాయి. కలిదిండి పరిసర గ్రామాల్లో చెరువుల్లో చెదురుమదురుగా చేపలు మృత్యు వాత పడుతున్నాయి. కలిదిండి మండలంలో 25 వేల ఎకరాల్లో చేపల సాగు చేస్తున్నారు. ఉద యాన్నే చెరువుల్లో చేపలు పైకి తేలాడంతో చెరువుల్లో బోటులను తిప్పుతూ ఆయిలింజన్లతో నీటిని రీసైక్లింగ్ చేస్తున్నారు. పెదలంక, మూల్లంక, భాస్కరావుపేట, సానారుద్ర వరం, సంతోషపురం, మట్టగుంట, గుర్వాయి పాలెం, కొత్తూరు గ్రామాల్లోని చెరువుల్లో చేపలు నీటిపై తేలాడుతూ వందల సంఖ్యలో చేపలు చనిపోతున్నాయి. రైతులకు కంటిమీద కునుకు ఉండటం లేదు. ఎకరానికి రూ.2 లక్షలకుపైగా పెట్టుబడి పెట్టారు. వేలాది రూపాయలు విలువైన ఖరీదైన మందులను చల్లుతున్నారు. విద్యుత్ కోత విధిస్తే ప్రత్యామ్నాయంగా అద్దె జనరేటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చేపలు చేతికి వస్తాయోరావోనని ఆందోళన చెందుతున్నారు.


చనిపోయిన చేపలు

నివారణ చర్యలు :

చేపల చెరువుల్లో ఆక్సిజన్ కొరత నివారణకు హైడ్రోజన్ పెరాక్సైడ్ చల్లాలని మండల మత్స్యశాఖాధికారి రవికుమార్ తెలిపారు. ఎకరానికి కిలో చొప్పున ఈ మందు పిచికారీ చేయాలన్నారు. చెరువుల్లో ఏరియేటర్లు తిరుగుతుండాలన్నారు. ఉదయాన్నే చెరువుల్లో ఆయిలింజన్లతో నీటిని రీసైక్లింగ్ చేయాలి. మేతలు తక్కువగా వేయాలి. ఆక్సిజన్ టాబ్లెట్లు తగు మోతాదులో వేయాలన్నారు.



దిక్కుతోచని రొయ్య రైతులు

పెరిగిపోతున్న విబ్రోలోడ్‌లు

నిలకడ లేని ధరలు

ఆకివీడురూరల్ జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందాన ఆక్వా పరిస్థితి ఉంది. ధరలు తగ్గుదల, వ్యాధులు, ఫీడ్ ధరలు పెరిగిపోవడం వంటి అనేక సమస్యలతో సతమతమవుతున్న ఆక్వా రంగంపై ప్రకృతి కన్నెర్ర చేసింది. నాలుగురోజులుగా వాతావరణంలో వచ్చిన మార్పులు ఆక్వాకు పెనుగండంగా మారాయి. ఎండల తీవ్రత అధికంగా ఉండి ఒక్కసారిగా మబ్బులు, చిరుజల్లులుతో వాతావరణంలో వచ్చిన ఆకస్మిక మార్పులతో రొయ్య రైతులను ఇబ్బందులు పాలు చేస్తున్నది. చెరువుల లోని నీరు కూడా వేడెక్కిన పరిస్థితి నుంచి ఒక్కసారిగా ఉష్ణోగ్రతల్లో వచ్చిన మార్పులతో రొయ్యలు ఉక్కిరిబిక్కిరి అయ్యి తట్టుకోలేక వ్యాధులు బారిన పడుతున్నాయి. వాతావరణం ఉక్కబోతగా ఉండటంతో నీటిలో ఆక్సిజన్ తగ్గిపోవడంతో రొయ్యలు చనిపోతున్నాయి. అంతేకాకుండా నీటి పారామీటర్స్ మార్పులు రావడం వల్ల రొయ్యలు వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోయి చనిపోతున్నాయి. ప్రధానంగా బ్యాక్టీరియా లోడ్ ఎక్కువగా అవడంతో పంట తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. విబ్రోలోడ్‌లు వస్తే మందులు కూడా పనిచెయ్యవని, పట్టుకుని అయినకాడికి అమ్ముకోవాల్సిందేనని రైతులు వాపోతున్నారు. వాటర్ టెస్టింగ్, పీస్ టెస్టింగ్‌ల పేరుతో రైతులు ల్యాబ్‌లు చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికే సాగు బాగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఇన్ని ఇబ్బందులు పడుతున్నా ధరలు మాత్రం ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా లేదని, ప్రభుత్వం 240 రూపాయలకు 100 కౌంటు ప్రకటించగా ప్రస్తుతం 220కే కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో ధరలు మరింత తగ్గించే స్తారని రైతులు భయాందోళనలు చెందుతున్నారు. ప్రభుత్వం పట్టించుకుని రైతులకు అండగా నిలబడాలని కోరుతున్నారు.

బ్లాక్ బర్లీ రైతులను ఆదుకున్నట్టే

మమ్మల్నీ ఆదుకోండి !

వర్జీనియా పొగాకు రైతుల విన్నపం

ప్రస్తుతం ఉన్న ధరలతో అప్పుల ఊబిలో రైతులు

మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి


జంగారెడ్డిగూడెం వేలం కేంద్రంలో వేలానికి సిద్ధంగా ఉన్న పొగాకు బేళ్లు

జంగారెడ్డిగూడెం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు బర్లీ పొగాకు రైతులను ఆదుకున్నట్టే వర్జీనియా రైతులను కూడా ఆదుకోవాలని మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఏజెన్సీ, మెట్ట ప్రాంతాల రైతులు కోరుతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం ఒక్కసారిగా రైతుల రూ.273 కోట్లు జమచేసింది. ఈ ఏడాది వైట్ బర్లీ పొగాకుకు క్వింటా రూ.15 వేలు ధర ఉన్నా కూడా పొగాకులో తేమ శాతం ఎక్కువగా ఉందని కంపెనీలు కొనుగోలు చేయడం లేదు. ఇక బ్లాక్ బర్లీ పొగాకును అసలు కొనుగోలు చేయడం లేదు. దీంతో ప్రభుత్వమే బ్లాక్ బర్లీ పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనడానికి ముందుకు వచ్చింది.

అప్పుల ఊబిలో వర్జీనియా రైతులు

రాజమండ్రి రీజియన్ ఎన్‌ఎల్‌ఎస్ పరిధిలో ఐదు పొగాకు వేలం కేంద్రాలున్నాయి. జంగారెడ్డిగూడెంలో రెండు వేలం కేంద్రాలు, దేవరపల్లి, గోపాలపురం, కొయ్యలగూడెంలో మొత్తం 12,863 మంది రైతులుండగా 21,226 హెక్టార్లలో పొగాకు సాగు చేశారు. 2024-25 పంట కాలానికి 58.25 మిలియన్ల పొగాకు పండించడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది. మార్చి 24న పొగాకు కొనుగోళ్ల ప్రారంభమైన నాటినుంచి ఇప్పటి వరకు రైతులకు గిట్టుబాటు ధరలు లేక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. గత సంవత్సరం రూ.411 అధిక ధర రాగా ఈ సంవత్సరం కేవలం రూ.290 మాత్రమే వచ్చింది. అది కూడా కొన్ని బేళ్ళకే ఆ ధర వస్తుందని రైతులు అసంతృప్తితో ఉన్నారు. సరాసరి ధర రూ.350కి పైగా వస్తేనే ప్రస్తుతం రైతులు బయట పడతారు. కంపెనీలన్నీ ఏకమై ధరలు రాకుండా చేస్తున్నారని లోగ్రేడు పొగాకును అసలు కొనడం లేదని దీంతో పొగాకును ఇళ్ల వద్ద ఉంచుకోవలసిన పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

బర్లీ పొగాకు రైతులను ఏ విధంగా ప్రభుత్వం ఆదుకుందో అదే విధంగా సీఎం చంద్రబాబు వర్జీనియా పొగాకు రైతులను ఆదుకోవాలని రైతు సంఘ నాయకులు పరిమి రాంబాబు, సత్రం వెంకట్రావు కోరుతున్నారు. ప్రభుత్వం ఆదుకోకపోతే రైతులకు ఆత్మ హత్యలే శరణ్యమని వెంటనే ఆదుకోవాలని రైతు సంఘనాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ ఏడాది రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని లోగ్రేడు పొగాకును వెనక్కి పంపించి వేస్తున్నారని ప్రతీరోజు ఐదు వేలం కేంద్రాల పరిధిలో వందల బేళ్ల వెనక్కి పంపుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతంలో అధికంగా వైట్‌బర్లీ, బ్లాక్ బర్లీ పొగాకును పండిస్తారు. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలలో తయారయ్యే సిగరెట్లలో బర్లీ పొగాకును ఎక్కువగా ఉపయో గిస్తారు. బర్లీ పొగాకును పొగాకు బోర్డుల ద్వారా కొనుగోలు చేయరు. పలు కార్పోరేట్ కంపెనీలు రైతులకు బర్లీ పొగాకు విత్తనాలు ఇచ్చి పంటలు పండిస్తాయి. పంటపండిన తర్వాత కొనుగోలు చేస్తామని ఆయా కంపెనీలు రైతులకు బాండ్లు కూడా ఇస్తాయి.


మంచం కింద దాగిన కొండ చిలువ

కొండచిలువ తప్పించుకుంది..!

చింతలపూడి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : చింతలపూడి గ్రామం నడిబొడ్డున ఉన్న ఒక ఇంట్లోకి కొండచిలువ చేరింది. స్నేక్ కాచర్స్‌కు పట్టిద్దామనుకునేసరికి తప్పించుకుంది. చింతలపూడి నగర పంచాయతీలోని సుప్రియన్‌పేట వెళ్లే రోడ్డులో ఒక ఇంట్లో బుధవారం రాత్రి తలుపు తీయగా మంచం వెనుక ఒక కొండ చిలువ దాగి ఉంది. ఒక్కసారిగా ఆందోళన పడిన స్థానికులు అటవీశాఖ, పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడకు చేరుకున్న అధికారులు ఇది కొండ చిలువ అని ఇక్కడ స్నేక్ కేచర్ లేడని, జంగారెడ్డిగూడెం నుంచి రావాలని సమాచారం ఇచ్చారు. అప్పటి వరకు ఇంటి తలుపు తీయకుండా గడియ వేయాలని సూచించారు. ఉదయం వచ్చిన స్నేక్ కేచర్ తలుపులు తెరువగా కొండ చిలువ కనిపించలేదు. పరిసరాల్లోను వెతికారు. కొండ చిలువ తప్పించుకుందని స్థానికులు గ్రహించారు. ఆ పరిసరాల్లోని గృహవాసులు కొండ చిలువ ఎక్కడికి వెళ్లిందోనని భయాందోళనలో ఉన్నారు. సమీపంలో ఒక చెరువు కూడా ఉంది.

సకల రోగ నివారిణి..



నేరేడు పండ్లతో ఆరోగ్య ప్రయోజనాలెన్నో

మార్కెట్‌లో జోరుగా విక్రయాలు

పాలకొల్లు అర్బన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): వేసవి కాలం వెళ్లి వర్షాకాలం వచ్చేసింది. ఈ సీజన్‌లో లభించే పండ్లలో నేరేడుపండ్లు ఒకటి. మార్కెట్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా వీటిని విరివిగా విక్రయిస్తున్నారు. పావు కేజీ రూ.50 లకు విక్రయిస్తున్నారు. చిరు వ్యాపారులు గ్రామాల్లోకి బండ్లపై వచ్చి అమ్ముతున్నారు. నేరుడు పండ్లను సకల రోగ నివారిణిగా చెబుతారు. వీటిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.


పాలకొల్లులో మోటారుసైకిల్‌పై నేరేడు పండ్లు అమ్ముతున్న వ్యాపారి

తింటే రోగాలు మాయం..

కడుపులో ఎంతో కాలం నుంచి పేరుకుపోయిన మలినాలను బయటకు వెళ్లడానికి నేరుడు పండు దోహద పడుతుంది. పేగుల్లో చుట్టుకుపోయిన వెంట్రుకలను కోసేసి బయటకు పంపే శక్తి నేరుడు పండుకు ఉందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ పండ్లు తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.మూత్ర సంబంధమైన సమస్యలపై కూడా నేరేడు బాగాపనిచేస్తుంది. నీరసం, నిస్సత్తువ ఉన్నవారు వీటిని తినడం వల్ల తక్షణ శక్తి కలుగుతుంది. వెన్ను నొప్పి, నడుం నొప్పి, మోకాళ్ల నొప్పులు కూడా తగ్గుతాయి. జిగట విరోచనాలతో బాధపడే వారు నేరేడు పండ్ల రసాన్ని రెండు నుంచి మూడు చెంచాలు చొప్పున తీసుకోవాలి. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడుకు, గుండెకు బాగా పనిచేస్తాయి. జ్వరంగా ఉన్న వారు ధనియాల రసంలో నేరేడు రసం కలపి తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. మూత్రం మంట తగ్గడానికి నిమ్మరసం, నేరేడురసం రెండు చెంచాలు చొప్పున నీటిలో కలిపి తీసుకోవాలి. అధిక బరువు ఉన్నవారు, మధుమేహంతో ఇబ్బంది పడేవారు సైతం వీటిని రోజుకు ఆరు నుంచి ఎనిమిది పండ్లు వరకూ తినవచ్చునని వైద్యులు చెబుతున్నారు. గర్భిణులు మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ తినరాదని చెబుతున్నారు. నేరేడు పండు అరగడానికి ఎక్కువ సమయం పడుతుంది. భోజనం చేసిన గంట తరువాత నేరేడు పండ్లు తింటే ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. అధికంగా తింటే మలబద్ధకం సమస్యతో పాటు నోటిలో వెగటుగా ఉంటుంది. తగు మాత్రం తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందని ఆయుర్వేద వైద్యులు సూచిస్తున్నారు.




పడుతూ లేస్తూ..

ఏజెన్సీ గ్రామాల రోడ్లపై కొండరెడ్ల యాతన

బుట్టాయగూడెం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ ఏజెన్సీ అటవీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా ధ్వంసం కావడంతో అత్యవసర సమయాల్లో బయట ప్రాంతాలకు రావాలంటే కొండరెడ్లు నిత్యం నరకయాతన పడుతున్నారు. ప్రాణాలను కాపాడుకోడానికి, నిత్యావసరాల కోసం కొండలు, వాగులు దాటుకుంటూ ధ్వంసమైన రోడ్లపై ప్రమాదాల అంచున ప్రయాణాలు చేస్తున్నారు. అటవీ ప్రాంతాల్లో కొండరెడ్ల గ్రామాలను కలుపుతూ అనేక లింకురోడ్లు ఉండగా అన్ని ప్రాంతాల్లో పూర్తిగా పాడైపోయాయి. ఇటీవల ఏజెన్సీలో కురుస్తున్న కొద్దిపాటి వర్షాలకు మారుమూల ప్రాంతాల రహదారులు బురదమయంగా తయారయ్యాయి. అడుగుతీసి అడుగు వేయాలంటే నరకం కనబడుతోందని కొండరెడ్లు గగ్గోలు పెడుతున్నారు. ప్రతి చిన్న అవసరానికి కిలో మీటర్ల మేర కాలినడకన, లేదంటే ద్విచక్ర వాహనంపై బయట ప్రాంతాలకు రావాలి. వర్షాలకు రహదారులు పాడైపోవడంతో పాటు రోడ్డుపైన బురద ఏర్పడటంతో కాలినడకన కూడా ప్రయాణం చేయడం కష్టంగా మారింది. కొండల ప్రాంతాల్లోని రహ దారులను దాటాలంటే పట్టపగలే చుక్కలు కనబడుతున్నాయని వాపోతున్నారు. రహదారులను బాగుచేయాలని అధికారులను కోరుతున్నా పట్టించుకున్నవారు లేరంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మారుమూల ప్రాంతాల్లో పాడైపోయిన రహదారులకు మోక్షం కల్పించాలని కోరుతున్నారు.

నిధులు మంజూరైనా రోడ్లు వేయడం లేదు..

ఏజెన్సీ ప్రాంతంలోని కొండరెడ్ల గ్రామాల్లోని రహదారులు వేయడానికి నిధులు మంజూరైన వేయడం లేదని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు కారం రాఘవ తెలిపారు. నిధులు మంజూరైనట్లు ఐటీడీఏ, పీఆర్ అధికారులు తెలిపారని కారణాలు ఏమైనా రోడ్ల పనులు మాత్రం ప్రారంభం కాలేదన్నారు. రహదారులు పాడైపోవడంతో కొండరెడ్లు ఆసుపత్రులకు, ఇతర అవసరాల కోసం బయట ప్రాంతాలకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారని అధికారులు వెంటనే రహదారుల పనులు చేపట్టి పూర్తిచేయాలని కోరారు.

సముద్ర కోత అడ్డుకట్ట పనుల పరిశీలన

నరసాపురం రూరల్, జూన్ 26 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని పీఎం లంక గ్రామంలో సుమారు రూ 13 కోట్లతో నిర్మిస్తున్న సముద్ర కోత నివారణ గోడ పనుల్ని గురువారం ఆర్డీవో దాసిరాజు పరిశీలించారు. సముద్ర ఒడ్డున ఉన్న వెంకటేశ్వర స్వామి గుడి నుంచి కిలోమీటర్ల మేర తొలి విడతగా గోడ పనులు చేపడుతున్నారు. ప్రముఖ కార్పోరేట్ సంస్థ డెలైట్ కంపెనీ సామాజిక సేవా కార్యక్రమంలో ఈ పనులకు ఆర్థిక సాయం సమకూర్చింది. జరుగుతున్న పనుల్ని ఆర్డీవో దాసిరాజు పరిశీలించారు. ఇంజనీర్ల నుంచి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట తహసీల్దార్ ఐవివి సత్యనారాయణ, వీఆర్వో బాలాజీలు ఉన్నారు.


పీఎం లంక వద్ద గోడ నిర్మాణ పనుల్ని పరిశీలిస్తున్న ఆర్డీవో దాసిరాజు

కాళ్లకూరు వెంకన్న హుండీ ఆదాయం రూ. 20.36 లక్షలు

కాళ్ళ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కాళ్ళకూరు గ్రామంలో ఉన్న స్వయంభూ వేంకటేశ్వరస్వామి ఆలయంలో దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం హుండీ ఆదాయం లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా 98 రోజులకు గాను స్వామివారి హుండీ లెక్కించగా 20 లక్షల 36 వేల 795 రూపాయలు వచినట్టు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి అరుణ్‌కుమార్ తెలిపారు. దేవదాయ శాఖ తనిఖీదారు వర్ధినీడి వెంకటేశ్వరరావు, ఆకివీడు గ్రూపు దేవాలయాల ఈవో అల్లూరి సత్యనారాయణరాజు సమక్షంలో గ్రామపెద్దలు, భక్తులు, మహిళా మండలి సభ్యులు, దేవస్థానం సిబ్బంది హుండీలు తెరచి లెక్కించినట్లు ఈవో తెలియజేశారు.



నేడు విశాఖ స్టీల్ ప్లాంట్‌లో బ్లాస్ట్ ఫర్నేస్-3
పునః ప్రారంభించనున్న కేంద్ర మంత్రి వర్మ

భీమవరం టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): విశాఖ స్టీల్ ప్లాంటులో బ్లాస్ట్ ఫర్నేస్-3ని శుక్రవారం మధ్యాహ్నం 12.22 గంటలకు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పునః ప్రారంభించనున్నట్టు కేంద్ర మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. మూడో బ్లాస్ట్ ఫర్నేస్‌తో రోజుకు 20 వేల టన్నులకు పైగా స్టీల్ ఉత్పత్తి జరగనుంది. ప్లాంటును పూర్తి సామర్థ్యంతో నడిపేందుకు, నష్టాల నుంచి బయట పడవేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూ. 11,440 కోట్ల ఆర్థిక సాయం చేసిందని తెలిపింది.

సమస్య పరిష్కరించిన మంత్రికి కృతజ్ఞతలు


మంత్రికి వినతిపత్రం అందజేసిన యూనియన్ నాయకులు (ఫైల్)

ఏలూరు క్రైం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు తమ సమస్య తెలియజేయగానే సత్వరమే పరిష్కరించారంటూ ఏపీ మెడికల్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె. కృష్ణమాచార్యులు, ప్రధాన కార్యదర్శి వి. దత్తాత్రేయులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వాసుపత్రుల్లోని పారిశుధ్య కార్మికుల జీతాలు, పీఎఫ్ బకాయిలు చెల్లించాలని కొద్ది రోజులుగా ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఏలూరు పర్యటనకు ఈ నెల 25న విచ్చేసిన మంత్రికి వినతిపత్రం అందించగా ఆయన వెంటనే చర్యలు తీసుకోవడంతో జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించారని, మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటికి కృతజ్ఞతలు తెలిపారు. తమ సమ్మె విరమించామని వారు ప్రకటించారు.

హర్షిత పాఠశాల గుర్తింపు రద్దు

కామవరపుకోట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): తడికలపూడిలో గల హర్షిత స్కూలు గుర్తింపును రద్దు చేసినట్టు ఎంఈవో డి.సుబ్బారావు తెలిపారు. పాఠశాల నిర్వాహకులపై పలువురు సీఐడీ కేసులు వేయడంతో ఆ పాఠశాల గుర్తింపు రద్దుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఈ మేరకు ప్రకటించిందని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ నందిగం రాణి పలువురు ప్రైవేటు వ్యక్తుల నుంచి పెద్ద మొత్తంలో రుణం తీసుకుని ఎగవేతకు పాల్పడినట్టు సీఐడీ విచారణలో నిర్ధారణ కావడంతో పాఠశాల గుర్తింపును రద్దు చేసేందుకు సీఐడీ అధికారులు ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. దీంతో పాఠశాల గుర్తింపును ప్రభుత్వం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ పాఠశాలలో చదివిన విద్యార్థుల టీసీలు, మార్కుల జాబితాలు, స్టడీ సర్టిఫికెట్లు కావాల్సిన వారు తమ కార్యాలయ పనివేళల్లో పొందవచ్చని, మరిన్ని వివరాల కోసం 79818 47878లో సంప్రదించాలని ఎంఈవో కోరారు.

బీజీబీఎస్ కళాశాల వద్ద అధ్యాపకుల ఆందోళన



నరసాపురం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బీజీబీఎస్ కళాశాల వద్ద గురువారం నలుగురు తాత్కాలిక అధ్యాపకులు ఆందోళనకు దిగారు. ముందస్తు సమాచా రం లేకుండా తమను లోనికి అనుమతించకపోవడంతో గేటు వద్దే బైఠాయించారు. రాత్రి వరకు ఆందోళన కొనసాగించారు. కళాశాల యాజ మాన్యం నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో తమ ఆందోళనను శుక్రవారం కూడా కొనసాగించాలని నిర్ణయించారు. దాదాపు రెండు దశా బ్దాలుగా కళాశాలలో ఝాన్సీలక్ష్మి, మనోహారి, గంగాలక్ష్మి, జ్యోతి అధ్యా పకులుగా పని చేస్తున్నారు. రెగ్యులర్ చేయాలని ప్రభుత్వంపై పోరాడుతున్నారు. ఈ క్రమంలో యాజమాన్యం వీరికి జీతాలు నిలుపుదల చేసింది. దీనిపై నిలదీసినందుకు, తమపై యాజమాన్యం కక్షపూరిత చర్యకు పాల్పడు తున్నట్లు ఆరోపిస్తున్నారు. దీనిపై కళాశాల కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ వివరణ ఇస్తూ ఈ నలుగురు ఉద్యోగుల్ని సస్పెండ్ చేసి 15 రోజులైందని, వీరికి లిఖితపూర్వకంగా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా తెలియజేశామన్నారు.

మహిళపై బ్లేడుతో దాడి చేసిన నిందితుడి అరెస్ట్


నిందితుడిని చూపిస్తున్న డీఎస్పీ

భీమవరం క్రైం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): భీమవరం రెస్ట్‌హౌస్ రోడ్డులోని వేణుగోపాలస్వామి గుడి వద్ద వివాహితపై ఈ నెల 25న బ్లేడుతో దాడి చేసిన నిందితుడిని గురువారం అరెస్ట్ చేసినట్టు భీమవరం డీఎస్పీ జయసూర్య తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గునుపూడి బ్రిడ్జిపేటకు చెందిన పోలిశెట్టి హేమంత్ ఒక సిమెంట్ దుకాణంలో పనిచేసేవాడు. అతనితోపాటు మామిడి సూర్యానాగమణి కూడా పనిచేసేది. ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. తనను వివాహం చేసుకోవాలని నాగమణిని హేమంత్ వేధించేవాడు. తనకు వివాహమై కుమార్తె కూడా ఉందని చెప్పినా అతను వినిపించుకునేవాడు కాదు. హేమంత్‌కు కూడా ఇటీవల వివాహమైంది. ఈ నెల 25న నాగమణి ఒంటరిగా ఉండగా హేమంత్ ఆమె ఇంటికి వెళ్లి వివాహం చేసుకోవాలని వేధించాడు. ఇద్దరి మధ్య ఘర్షణ పెరగడంతో వెంట తెచ్చుకున్న బ్లేడుతో ఆమెపై దాడి చేశాడు. ఆమె కేకలు వేయగా పరారయ్యాడు. ఆమెను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు హేమంత్‌ను గాలించి బైపాస్ రోడ్డులో అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. ఆమె పెళ్ళికి తిరస్కరించడం వల్లే దాడి చేసినట్టు హేమంత్ ఒప్పుకున్నాడు. కేసును 24 గంటల్లో ఛేదించిన వన్‌టౌన్ పోలీసులను జిల్లా ఎస్పీ అస్మి, డీఎస్పీ జయసూర్య అభినందించారు. సీఐ ఎం.నాగరాజు, ఎస్ఐలు కిరణ్ కుమార్, కృష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదం.. రూ. 5.50 లక్షల ఆస్తినష్టం

ఉండి, జూన్ 26(ఆంధ్రజ్యోతి): షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి రూ.5.50 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. మహదేవపట్నంలో కుడిపూడి పద్మావతి రెండు పోర్షన్ల బిల్డింగ్‌లో ఒక పోర్షన్ అద్దెకివ్వగా అద్దెకిచ్చిన ఇంట్లోని ఫ్రిజ్‌లోంచి ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇంట్లోని గృహోపకరణాలు ఇతర సామగ్రి దగ్ధమయ్యాయి. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. భీమవరం నుంచి ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఉండి తహసీల్దారు నాగార్జునకు వివరాలను అందించినట్లు వీఆర్వో చిన్నారావు తెలిపారు.

అభివృద్ధే లక్ష్యంగా పాలన

- డ్వాక్రా గ్రూపుల్లో అవకతవకల కారణంగా గ్రామాల్లో వివాదాలు
- తప్పు చేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి
- ఇళ్ల నిర్మాణాలకు బిల్లు జనరేట్ అయిన మూడు రోజుల్లోనే.. లబ్ధిదారుల ఖాతాలకు సొమ్ము
- జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశంలో మంత్రి పార్థసారథి



జడ్పీ స్థాయీ సంఘ సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పద్మశ్రీ

ఏలూరుసిటీ, జూన్ 26(ఆంధ్రజ్యోతి):అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం కూటమి పాలన సాగుతోందని అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖమంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. గురువారం ఏలూరు జిల్లా పరిషత్‌లో నిర్వహించిన స్థాయి సంఘ సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డీఆర్‌డీఏ, గృహ నిర్మాణం, తదితర సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి అధికారులతో సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపుల్లో అవకతవకలకు పాల్పడిన, తప్పు చేసిన వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని డ్వాక్రా సంఘాల్లో కొందరి తప్పుల వల్ల గ్రామాల్లో గొడవలకు దారి తీస్తున్నాయని సంబంధిత ఆరోపణలు వచ్చిన వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లాలో జూలై మాసం నుంచి 2967 మందికి స్పౌజ్ పెన్షన్లు అందిస్తామన్నారు. ఈ జూన్ మాసంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 1,83,779 మందికి రూ.80.41 కోట్లు అందిచామన్నారు. జిల్లాలో 21 వేల సంఘాలకు గాను రూ. 1319.74 కోట్లు రుణాలు అందించాలనే లక్ష్యంగా తీసుకుని ఇంత వరకు 12,620 సంఘాలకు రూ. 1039.55 కోట్లు మంజూరు చేశామన్నారు. స్త్రీనిధి కింద ఈ ఏడాది 20,694 సభ్యులకు రూ. 206.94 కోట్లు మంజూరు చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి బిల్లులు జనరేట్ అయిన మూడు రోజుల్లోనే లబ్ధిదారుల ఖాతాలకు సొమ్ము జమ చేస్తామని తెలిపారు. జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), జడ్పీ సీఈవో ఎం శ్రీహరి, డిప్యూటీ సీఈవో కె.భీమేశ్వర్, ఆచంట జడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్, పలువురు జడ్పీటీసీలు, డీఆర్‌డీఏ పీడీ విజయ రాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు జడ్పీస్థాయి సంఘాలకు సంబంధించి 1 నుంచి 7 వరకు స్థాయి సంఘాల సభ్యులు, అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమన్వయంగా పనిచేయాలి : జడ్పీ చైర్‌పర్సన్

ఉభయ జిల్లాల అధికారులు కలిసికట్టుగా పనిచేసి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాను అగ్రగామిగా నిలపాలని జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. ఉభయ జిల్లాలోని మండలాల వారీగా మంజూరైన పనులు, ప్రగతి, పెండింగ్ పనులు, ఉన్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా పరిషత్ సమావేశాలకు అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. జడ్పీ టీసీ సభ్యులను అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలకు, ముఖ్యమైన కార్యక్రమాలకు తప్పనిసరిగా ఆహ్వానించాలని, శిలాఫలకాలపై ప్రొటోకాల్ ప్రకారం పేర్లు ఉండాలని ప్రొటోకాల్ పాటించని అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జిల్లా పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం

ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో జడ్పీ నిధులు రూ. 55 లక్షలతో డ్రైయిన్, తారు రోడ్డు నిర్మాణాలకు మంత్రి కొలుసు పార్థసారథి శంకు స్థాపన చేశారు. తొలుత జిల్లా పరిషత్ ఆవరణలో గల జాతీయ నాయకుల విగ్రహాలకు రూ. 5 లక్షలతో ఏర్పాటు చేసిన లాడర్స్‌ను ఆయన ప్రారంభించారు. ఎన్‌టీఆర్ విగ్రహానికి ఏర్పాటు చేసిన లాడర్‌ను కూడా ప్రారంభించి ఎన్‌టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మహాత్మాగాంధీ, జ్యోతీరావుపూలే, అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్, మదర్‌థెరిస్సా, ఇంది రాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ, ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్ దాసరి ఆంజనేయులు పాల్గొన్నారు.



ప్రజల భవిష్యత్తును నాశనం చేసేందుకు కుట్రలు

- అల్లరి మూకలతో విద్వేషాలు సృష్టిస్తున్న వైసీపీ నాయకులు
- విలేకరుల సమావేశంలో మంత్రి పార్థసారథి

ఏలూరుసిటీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఒక వైపు విజన్ 2047 లక్ష్యంగా రాష్ట్రంలో ప్రతి జిల్లాను సమగ్రాభివృద్ధి చేయడం లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రమిస్తుంటే, మరో వైపు విద్వేషాలు, భావోద్వేగాలు, అల్లరి మూకలను రెచ్చగొడుతూ రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేయాలని కొంతమంది రాజకీయ నాయకులు చూస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. జడ్పీ సమావేశం అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది నాయకులు చేస్తున్న పనులు వల్ల ఈ రాష్ట్ర భవిష్యత్, పిల్లల భవిష్యత్ ఏ విధంగా ఉంటుందనేది ప్రజలు గమనించాలన్నారు.ప్రజలను రెచ్చగొట్టే విధంగా సందేశాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం ద్వారా యువతకు ఏ విధమైన సందేశాన్ని ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రాజకీయ నాయకుల విలువలను దిగజార్చే విధంగా చేస్తున్న నాయకుల తీరును ప్రజలు గమనించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన సూపర్ సిక్స్ కార్యక్రమాలను అమలు చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు.

రాష్ట్రాన్ని సర్వతో ముఖాభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పరి పాలన అందిస్తుందన్నారు. ఒక్కో జిల్లాకు ఒక్కో భౌగోళిక పరిస్థితులు, అవసరాలు ఉంటాయని వాటిని బట్టి ఆ జిల్లాల పరిస్థితులు , వెనుకుబాటు తనాలను పరిగణలోకి తీసుకుని అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

విధి నిర్వహణలో విషాదం

ఒకరు ఎస్ఐ.. మరొకరు కానిస్టేబుల్. క్రైం విభాగంలో పలు కేసులు ఛేదించడంలో ఆరితేరినవారు. నిందితుల గాలింపు తరచు కలసి ప్రయాణాలు చేసేవారు. ఎప్పటిలాగే గంజాయి కేసులో నిందితులను పట్టుకునేందుకు బయలుదేరిన ఈ ఇద్దరూ రోడ్డు ప్రమాదంలో అసులువుబాశారు. విధి నిర్వహణలో మంచి పేరు ప్రఖ్యాతులున్న ఎస్ఐ.. ఆయన వెంటే నడిచే కానిస్టేబుల్ ఇలా విగతజీవులుగా మారిపోవడం పోలీసు వర్గాలను కలచివేసింది.

- సూర్యాపేట జిల్లా కోదాడ ప్రమాదంలో ఎస్ఐ, కానిస్టేబుల్ మృతి
- మరో కానిస్టేబుల్, డ్రైవర్‌కు తీవ్ర గాయాలు
- గంజాయి కేసులో నిందితులను పట్టుకునేందుకు వెళుతుండగా మృత్యుఒడికి..
- ఎస్ఐ స్వస్థలం నరసాపురంలో అంత్యక్రియలు


నివాళులర్పిస్తున్న విప్ నాయకర్, రోదిస్తున్న కుటుంబ సభ్యులు

నరసాపురం, కోదాడ జూన్ 26(ఆంధ్రజ్యోతి):సూర్యాపేట జిల్లా కోదాడ శివారులో జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో నరసాపురానికి చెందిన ఎస్ఐ ముద్దాల అశోక్‌తో పాటు కానిస్టేబుల్ మృతి చెందారు. మరో కానిస్టేబుల్, డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. కోదాడ సీఐ శివశంకర్ తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసుల్లో విక్రేతలు హైదరాబాద్‌లో ఉన్నారనే సమాచారం మేరకు ఆలమూరు ఎస్ఐ ముద్దాల అశోక్(46), సమీప ఆత్రేయపురం పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్(32), రావులపాలెం పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యస్వామి ప్రైవేటు వాహనంలో బుధవారం రాత్రి 10:30గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరారు. వాహనాన్ని ప్రైవేటు డ్రైవర్ రమేష్ నడుపుతుండగా, డ్రైవర్ పక్కన ఎస్ఐ అశోక్, వెనుక సీటులో ఇద్దరు కానిస్టేబుల్స్ కూర్చున్నారు. వీరు ప్రయాణిస్తున్న కారు గురువారం తెల్లవారుజామున 2:45గంటలకు ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు టోల్‌ప్లాజాకు చేరుకుంది.

గంటసేపు విశ్రాంతి తీసుకున్నా..

డ్రైవర్ రమేష్ నిద్ర వస్తుందని చెప్పడంతో వాహనాన్ని రహదారి పక్కగా నిలిపి కాఫీ తాగి, కారులోనే గంట పాటు నిద్రపోయారు. ఉదయం 3:45గంటలకు టోల్‌ప్లాజా నుంచి బయలుదేరారు. 4:15 గంటలకు కోదాడ సమీపంలోని దుర్గాపురానికి చేరుకునే సమయంలో ముందు అతి వేగంగా వెళుతున్న లారీ ఒక్కసారిగా ఎడమ నుంచి కుడి వైపు రావడంతో లారీ వెనుకగా ఉన్న పోలీసు వాహనం లారీని ఢీకొట్టింది. ఈ ఘటనతో కారుకు ఎడమ పక్కన ముందు సీటులో ఉన్న ఎస్ఐ అశోక్, వెనుక సీటులో ఉన్న కానిస్టేబుల్ బ్లెస్సన్‌జీవన్ అక్కడికక్కడే మృతి చెందారు. మరో కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యస్వామి, డ్రైవర్ రమేష్‌లు తీవ్రంగా గాయపడ్డారు.

కోదాడ పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కారులో ఇరుక్కున్న వారిని అతి కష్టంమీద బయటికి తీశారు. క్షతగాత్రులను ప్రథమ చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడినుంచి మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ మృతదేహాలకు కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు.

క్షణాల్లో జరిగింది: డ్రైవర్ రమేష్

లారీ డ్రైవర్ కుడివైపుకు వస్తాడని అనుకోలేదు. క్షణాల వ్యవధిలో ప్రమాదం జరిగింది. ఏమి జరుగుతుందో అర్థం కాలేదు. దిమ్మర పోయినట్లు ఉంది. ప్రమాదంలో ఎస్సై, కానిస్టేబుల్ సార్లు మరణించటం బాధవేస్తుందని రమేష్ కంటతడి పెట్టుకున్నాడు.

అశోక్ స్వస్థలం నరసాపురం


ఆయన స్వస్థలం నరసాపురం. వైఎన్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. 2009లో ఎస్సై ఉద్యోగాన్ని సంపాదించారు. బొమ్మూరు, తుని, మండపేట, కొత్తపేటల్లో ఎస్సైగా పని చేశారు. తరుచూ స్వస్థలం నరసాపురం వచ్చి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో సరదగా గడుపుతుంటారు. ఆయనకు భార్య శ్రీవల్లి, ఇద్దరు కుమారులు ఉన్నారు. ముగ్గురు సోదరులు, ఒక సోదరి ఉన్నారు. నరసాపురంలో పెద్ద సోదరుడు ఉంటున్నాడు.

త్వరలో సీఐగా పదోన్నతి వస్తుంది

'త్వరలో సీఐగా పదోన్నతి వస్తుంది, జాబితాలో నా పేరు ఉంది, రాగానే ఆ సంతోషాన్ని మీతో షేర్ చేసుకుంటా'.. ఇవి ముద్దాల అశోక్ కుటుంబ సభ్యులకు, మిత్రులకు చెప్పిన చివరి మాటలు, ఆ హోదా పొందకుండానే విగతజీవిగా స్వస్థలం నరసాపురానికి చేరడం పలువురిని కంటతడి పెట్టించింది. అశోక్ చివరి మాటలను తలచుకుంటూ ఆయన పార్థివదేహానికి నివాళులర్పించారు.

కంటతడి పెట్టిన డీఎస్పీ

ఎస్సై అశోక్ పార్థివదేహాన్ని సందర్శించి కోనసీమ జిల్లా మండపేట డీఎస్పీ మురళీకృష్ణ కంటతడి పెట్టారు. మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి భావోద్వేగానికి గురయ్యారు. పోలీసులు ఆయన్ను పక్కకు తీసుకెళ్లారు. ఆలమూరు స్టేషన్ సిబ్బంది, మహిళా కానిస్టేబుళ్లు రోదించారు.


అంతిమ యాత్రలో బంధువులు, స్నేహితులు

నరసాపురం చేరుకున్న పార్థివదేహం

సూర్యపేటలో పోస్టుమార్టం అనంతరం అశోక్ పార్థివదేహం నరసాపురం చేరుకుంది. ఆయన నివాసం వద్దకు బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జిల్లా ఎస్పీ నయీం అస్మి, ఏఎస్పీ భీమారావు, ప్రభుత్వ విప్ నాయకర్, కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణారావు, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, డీఎస్పీ మురళీకృష్ణ, ఆయన బ్యాచ్ మేట్స్, ఉభయగోదావరి జిల్లాలకు చెందిన పలువురు పోలీస్ అధికారులు అశోక్ పార్థివదేహానికి నివాళులర్పించారు.

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

ఇటు అశోక్ అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో పట్టణంలో గోదావరి ఒడ్డున నిర్వహించారు. చితికి కుమారుడు నిప్పుపెట్టాడు. పోలీసులు మూడు రౌండ్లు గాల్లో కాల్పులు చేశారు. అంతకు ముందు అంతిమయాత్రలో ఎస్పీ నయీంతోపాటు పలువురు పోలీసులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

భర్తను అరెస్ట్ చేయాలని భార్య ఆత్మహత్యాయత్నం

ఏలూరు క్రైం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : తన భర్తను అరెస్టు చేయాలంటూ ఒక యువతి పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఏలూరు రూరల్ మండలం బీడీ కాలనీకి చెందిన లావేటి మోహనమ్మ (32) తల్లిదండ్రులు లేకపోవడంతో అనాథాశ్రమంలో ఉండేది. పనుల్లో పరిచయమైన సోమేశ్వరరావు ఆమెను రెండో భార్యగా వివాహం చేసుకున్నాడు. ఇటీవల వారి మధ్యలో మనస్పర్థలు రావడంతో మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు ఐదు పర్యాయాలు కౌన్సెలింగ్ ఇచ్చి భర్తతోనే ఆమెను పంపించారు. తన భర్త వేధిస్తున్నాడంటూ మహిళా పోలీస్ స్టేషన్‌లో మళ్లీ ఫిర్యాదు చేయడంతో సోమేశ్వరరావుపై కేసు మోదు చేసి అతనికి 41ఎ కింద నోటీసు ఇచ్చారు. తన భర్తను అరెస్టు చేసి జైల్‌లో పెట్టాలని ఆమె పోలీసులను కోరింది. అతడిని మళ్లీ పిలిచి కౌన్సెలింగ్ చేసి ఈనెల 25న అతనితోనే పంపించారు. మానసిక ఆందోళనతో ఉన్న మోహనమ్మ గురువారం ఉదయం జిల్లా జైలు వద్దకు వెళ్లి పెట్రోల్ పోసుకుని అంటించుకుంది. పోలీసులు ఆమెను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి చేర్పించారు.

మోహనమ్మ ఫిర్యాదుపై కేసు నమోదుచేసి చట్ట ప్రకారం నోటీసు ఆమె భర్తకు నోటీసు ఇచ్చామని 5 పర్యాయాలు కౌన్సెలింగ్ చేశామని డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్ చెప్పారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒంటరిగా ఉండడం, భర్తతో వివాదంతో మానసిక ఆందోళనకు గురైనట్లు గుర్తించామన్నారు. అన్ని కోణాల్లో విచారిస్తున్నామన్నారు.


పాలకొల్లులో విద్యార్థులు, పోలీసులతో నిర్వహిస్తున్న అవగాహన ర్యాలీలో పాల్గొన్న మంత్రి డాక్టర్ నిమ్మల

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు

పాలకొల్లు టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): యువతను చెడగొట్టే మాదక ద్రవ్యాలు లేని సమాజం నేడు అవసరమని, ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.ప్రపంచ మాదక ద్రవ్య వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డ్రగ్స్ వాడకం, పొగాకు వినియోగం, వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిగిస్తూ పట్టణంలో పోలీసులు, కళాశాల విద్యార్థులు గురువారం చేపట్టిన వాక్ థాన్ కార్యక్రమం (ర్యాలీ)లో ముఖ్య అతిథిగా మంత్రి నిమ్మల పాల్గొని మాట్లాడారు.ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ 1, 2 యూనిట్లు, పట్టణ సీఐ రజనీ కుమార్, సిబ్బందితో నిర్వహించిన ర్యాలీలో మాదక ద్రవ్యాల అమ్మకం, రవాణ, చట్టపరమైన శిక్షలపై అవగాహన కలిగించారు. కళాశాలలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే చెడు ఫలితాలపై ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ రాజేశ్వరి అధ్యాపకులు విద్యార్థులకు అవగాహన కలిగించారు.


ఎంవోయు చేసుకుంటున్న వీసీ గోపాల్, అమెరికా వర్సిటీ ప్రొఫెసర్ ఎడ్వర్డ్, ఇతర అధికారులు

ఉద్యాన వర్సిటీ బోధన, పరిశోధన మరింత విస్తరిస్తాం

ఉపకులపతి డాక్టర్ కె.గోపాల్

తాడేపల్లిగూడెం రూరల్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): ఉద్యాన విశ్వవిద్యాలయంలో బోధన, పరిశోధన విస్తరణ అంశాలు మరింత మెరుగుపరిచేలా అభివృద్ధికి ఎంవోయు దోహదపడుతుందని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ కె.గోపాల్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెం ఉద్యాన వర్శిటీ పరిపాలన భవనంలో గురువారం అమెరికాకు చెందిన కాన్సాస్ స్టేట్ వర్శిటీతో పరస్పర ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అమెరికా వర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్‌వో కృషి ఎడ్వర్డ్, వర్శిటీ వీసీ గోపాల్‌లు పరస్పర ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ ఎంవోయు ద్వారా రానున్న రోజుల్లో రెండు వర్శిటీల మధ్య బోధనా, సాంకేతిక, పరిశోధన అంశాలపై పరస్పరం బలోపేతం కావడానికి వీలుంటుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్, విశ్వవిద్యాలయ అధికారులు డాక్టర్ ఎం.మాధవి, రిజిస్ట్రార్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి


రవీంద్ర (ఫైల్)

నూజివీడు టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన నూజివీడు కొత్తపేటలో చోటు చేసుకుంది. మృతుడి మేనమామ నెరుసు నాగేశ్వరరావు వివరాలు ప్రకారం నూజివీడుకు చెందిన పి. రవీంద్ర (20) తన మేనమామ నాగేశ్వరరావుతో కలిసి నూజివీడులో ఉంటున్నాడు. బుధవారం స్థానికులతో వివాదం ఏర్పడటంతో వారు రవీంద్రపై దాడి చేసి, పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టడంతో పోలీసులు రవీంద్రను అదుపులోకి తీసుకుని తిరిగి విడిచిపెట్టారు. ఈ క్రమంలో రవీంద్ర తీవ్ర భయాందోళనకు గురయ్యాడు. అతని మేనమామ గురువారం ఉదయం అల్పాహారం తీసుకునేందుకు బయటకు వెళ్లి తిరిగి వచ్చేసరికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని స్వాధీనపరుచుకున్న నూజివీడు పట్టణ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుమార్తెను చూడడానికి వెళుతూ..

ప్రమాదంలో తల్లి మృతి

భీమడోలు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న కుమార్తెను చూడడానికి వెళుతూ తల్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. పూళ్ల గ్రామంలో గురువారం జరిగిన ప్రమాదంలో తండ్రికి స్వల్పగాయాలయ్యాయి. ఎంఎంపురం గ్రామంలో ఉంటున్న లక్ష్మీతిరుపతమ్మ అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రిలో ఉంది. కుమార్తెను చూడడానికి మండవల్లి మండలం కొవ్వాడలంక గ్రామానికి చెందిన ఘంటశాల సీతామహాలక్ష్మి (61) ఆమె భర్తతో ఎంఎంపురం గ్రామం నుంచి పూళ్ల వైపు మోటారు సైకిల్‌పై వెళుతున్నారు. పంచాయతీ కార్యాలయం సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో సీతామహాలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. భర్త ఘంటశాల రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యువతి అదృశ్యం?

ఆకివీడు రూరల్/ఆకివీడు జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కలిదిండి మండలం కాళ్లపాలెం గ్రామానికి చెందిన పి నాగేశ్వ రరావు ఆకివీడులో మనుమరాలితో ఉంటున్నారు. ఈనెల 24న తన మనుమరాలు కనిపించడం లేదని ఆకివీడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ నాగరాజు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

పెదపాడు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎస్సై కట్టా శారద సతీష్ తెలిపారు. బస్టాండ్ సెంటర్‌లో సిబ్బందితో కలిసి వాహనాలను గురువారం తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు లేని వారికి జరిమానా విధించారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. తనిఖీల్లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పవన్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే మద్దిపాటి



ద్వారకాతిరుమల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): అఖండ గోదావరి టూరిజం ప్రాజెక్టు శంకుస్థాపనకు రాజమహేంద్రవరం వచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు ఘనస్వాగతం పలికారు. పూలబొకే అందించారు.



సైబర్ మోసాలపై జాగ్రత్తలతో పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న ఎస్ఐ, ఎన్‌సీసీ క్యాడెట్స్

ఇన్‌స్టాగ్రాం, వాట్సాప్ మోసాలపై జాగ్రత్త

సైబర్ సెక్యూరిటీ విభాగం ఎస్ఐ

ఏలూరు అర్బన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): స్కాలర్‌షిప్‌లు, ఇంటర్న్‌షిప్ పేరుతో సైబర్ మోసాలకు పాల్పడతారని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ విభాగం ఎస్ఐ ఎస్.వల్లిపద్మ హెచ్చరించారు. ఎన్‌సీసీ కేడెట్లకు సీఆర్ఆర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న వార్షిక శిక్షణ శిబిరంలో గురువారం సైబర్ మోసాలపై అవగాహన కలిగించారు. ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు సోషల్‌మీడియాను ఎక్కువగా వినియోగిస్తుండడంతో ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఉద్యోగ వెబ్‌సైట్లు, తదితర ప్లాట్‌ఫామ్‌ల ద్వారా విద్యార్థులను మోసగిస్తున్న కేసుల సంఖ్య పెరుగుతోందన్నారు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రాం, వాట్సాప్ లింక్‌లతో మోసాలు ఎక్కువయ్యాయన్నారు. తెలియని లింక్‌లు, మెసేజ్‌లపై క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ షేర్ చేయవద్దన్నారు. అనుమానాస్పద సందేశాలు వచ్చినపుడు తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే 1930 నంబరుకు కాల్‌చేయాలన్నారు. క్యాంపు కమాండెంట్ కల్నల్ విశ్వజిత్ శ్రీవాస్తవ, డిప్యూటీ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ తీర్థప్రసాద్, ఎంవీ.ప్రేమ్‌సాగర్, ఎన్‌సీసీ జిల్లా కార్యాలయ సూపరింటెండెంట్ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధితుల ఇళ్ల వద్దకు సీఎంఆర్ఎఫ్ సహాయం



చెక్కు అందజేస్తున్న చింతమనేని ప్రభాకర్

దెందులూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబునాయుడు పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మందికి సహాయం చేస్తున్నారని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. రామారావుగూడెం యాదవులపేటలో అరిగిల రామతులసి, గాలాయగూడెంలో అంబటి సుబ్బారావు, బెల్లపు వాసు, ముప్పవరంలో షేక్ రహీమ్, కొవ్వలిలో తానింకి రమేశ్ ఇళ్లకు వెళ్లి గురువారం చింతమనేని చెక్కులను అందజేశారు. ఆయన వెంట మోతుకూరి నాని, మాగంటి మిల్లుబాబు, పూజారి శ్రీనివాస్, ఏనుగు రామకృష్ణ, కె.పాటేశ్వరావు, కసుకుర్తి రామకృష్ణ, బగాతి చిన్నారావు, బోడేటి మోహన్‌బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

ఇచ్చిన హామీ నెరవేర్చాలి

ఏపీఎంసీఏ నాయకుల వినతి



సచివాలయం వద్ద ఏపీఎంసీఏ నాయకులు

ఏలూరు రూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు గురువారం సచివాలయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేషీలోని ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేసినట్లు ఏపీ ఎంసీఏ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కూరెళ్ల సురేంద్ర తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల కలెక్టరేట్ వద్ద 27 రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టమన్నారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, ఈపీఎఫ్ పునరుద్ధరించాలని, ఎక్స్‌గ్రేషియా పాలసీ తీసుకురావాలని, ఫిక్స్‌డ్‌పే అమలు చేయాలని డిమాండ్లతో ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల వద్ద 27 రోజుల పాటు ఆందోళన చేసినట్లు తెలిపారు. ఈక్రమంలో ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీ మేరకు సమస్య పరిష్కరించాలని వినతి పత్రం అందించినట్లు సురేంద్ర తెలిపారు. ఏపీ ఎంసీఏ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

5 నుంచి సీపీఐ జిల్లా మహాసభలు

చింతలపూడి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): చింతలపూడిలో వచ్చే నెల 5, 6, 7 తేదీల్లో జరిగే సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. మహాసభలను జయప్రదం చేయడానికి జిల్లాలోని అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో తరలి రావాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా మహాసభల వాల్‌పోస్టర్‌ను వనజ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా మహాసభలు జరిగే స్థలాన్ని పరిశీలించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డేగా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ, రాష్ట్ర సమితి సభ్యులు ఎం.డి.మునీర్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, కారం దారయ్య, హేమశంకర్, కంచర్ల గురవయ్య, తొర్లపాటి బాబు, సాయిబాబు పాల్గొన్నారు.

రోడ్డు మూసివేశారని మహిళల ఆందోళన

టీ.నర్సాపురం, జూన్26(ఆంధ్రజ్యోతి): తాము ఎంతో కాలంగా నడిచే రోడ్డు మార్గాన్ని కొందరూ వ్యక్తులు తాడిచెట్లు, ముళ్లకంప వేసి మూసివెయ్యడాన్ని నిరసిస్తూ కేతవరం పంచాయతీలోని బర్రేవారిగూడెంకు చెందిన మహిళలు ఆందోళన చేపట్టారు. రోడ్డుపై తాటిచెట్లు, కంచెవేసిన వారిని కఠినంగా శిక్షించాలని, తక్షణం కంచె తొలగించాలని గురువారం రోడ్డుపై బైఠాయించడంతో వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ బర్రేవారిగూడెంలో 30 కుటుంబాలు నివాసం ఉంటున్నారని వారు తెలిపారు. గత రెండురోజులుగా రోడ్డు మార్గం మూసివేయడంతో బయటకు వెళ్లేదారిలేక ఇబ్బందులుపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు మూసివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డేంజర్‌లో డిగ్రీ !

(5వ పేజీ తరువాయి)

వారు ఎక్కువగా ఇంటర్ తర్వాత ఇతర వృత్తులు నేర్చుకుంటూ వేరేచోట జీతానికి పనిచేస్తూ దూరవిద్య ద్వారా డిగ్రీ చదివేందుకు ఇష్టపడుతున్నారు. దీంతో చాలా డిగ్రీ కళాశాలలు రెగ్యలర్ డిగ్రీతోపాటు దూర విద్యా కోర్సులకు వారి కళాశాలల్లో అడ్మిషన్స్ తీసుకుంటున్నారు. వాటి ద్వారా ఏటా దూరవిద్యలో రెండు వేలకు పైగా విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేస్తున్నారు. మరోవైపు జూన్ ముగుస్తున్నా.. అడ్మిషన్లు మొదలు కాకపోవడంపైన ఆందోళన వ్యక్తమవుతోంది.

ఆ రెండు గ్రూపులకే డిమాండ్..

బీఏ, బీకాం, బీఎస్సీ, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ కంప్యూటర్స్, బీఏ హిస్టరీ వంటి 70 వరకూ బ్రాంచిలు ఉన్నాయి. అన్నింటిలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, బీకాం కంప్యూటర్స్ కోర్సులకే అధిక డిమాండ్ ఉంది. మిగిలిన బ్రాంచిల్లో చేరేందుకు విద్యార్థులు ముందుకు రాకపోవడంతో వాటికి ప్రాధాన్యత సన్నగిల్లింది. ఆ కోర్సులకు ఏడాదికి రూ.20 వేలు చొప్పున మూడేళ్లకు రూ.60 వేలు ఖర్చవుతోంది.

అఖండ గోదావరి పరవళ్లు !

(5వ పేజీ తరువాయి)

గొరగనమూడిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వామి జ్ఞానానంద వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసి వృద్ధులకు తోడూ నీడగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో బొమ్మూరులో ఏర్పాటుచేసిన సైన్స్ మ్యూజియానికి స్వామి జ్ఞానానంద పేరును డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రతిపాదించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



జంగారెడ్డిగూడెంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎస్పీ రవిచంద్ర



జీలుగుమిల్లిలో నిర్వహించిన ర్యాలీలో డీఎస్పీ వెంకటేశ్వరరావు



సదస్సులో మాట్లాడుతున్న న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్

మాదకద్రవ్యాల విక్రయం.. వినియోగం..

అరికడదాం

జంగారెడ్డిగూడెం,జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా మునిసిపల్ కమిషనర్ కేవీ.రమణ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ యు.రవిచంద్ర మాట్లాడుతూ అందరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. విక్రయాలు, వినియోగం అరికట్టి మాదక ద్రవ్య రహిత పట్టణంగా చేయడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కమిషనర్ రమణ కోరారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ కె.స్లీవజోజీ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, కొండ్రెడ్డి కిశోర్, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, పెనుమర్తి రామకుమార్, రాజాన పండు, చెరుకూరి శ్రీధర్, షేక్ యాకూబ్, కొప్పాక శ్రీనివాసరావు, ఎస్సైలు జబీర్, శశాంక, ఎక్సైజ్, రవాణా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ బుట్టాయగూడెం: మండల కేంద్రంలో మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నివారణపై అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి నెహ్రూబొమ్మ సెంటరు వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో కె.జ్యోతి, తహసీల్దార్ పీవీ.చలపతిరావు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

◆ ద్వారకాతిరుమల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుణ్ణంపల్లి హైస్కూల్‌లో మాదకద్రవ్యాల వినియోగం వల్ల అనర్థాలను ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థులు ప్లకార్డులతో నినాదాలు చేశారు. మద్దాల పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

◆ చింతలపూడి: నగర పంచాయతీ అధికారులు, పోలీసులు, విద్యార్థులు, కూటమి నాయకులు ఫైర్ స్టేషన్ సెంటర్ నుంచి పాతబస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్ఐ సతీష్‌కుమార్, కూటమి నాయకులు రాజారెడ్డి, కొత్తపూడి శేషగిరిరావు, చీదరాల మధుబాబు, తాటి అప్పారావు, మాటూరి వెంకట్రామయ్య, తోట నారాయణ, సీఐ క్రాంతికుమార్, తహసీల్దార్ ప్రమ ద్వర, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

◆ కుక్కునూరు: మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ఫలితాలను, చట్టపరమైన చర్యలను అధికారులు వివరించారు. స్థానిక ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ రమేశ్‌బాబు, ఎంపీడీవో నరసింహరావు, ఎం.యుగంధర్, మంత్రి గోపాలకృష్ణ, వెంకన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

◆ కామవరపుకోట: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ కె.విజయబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగం కోఆర్డినేటర్ జి.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.మల్లేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ విభాగం కోఆర్డినేటర్ జి.శ్రీనివాసరావు, ఎం.ఉషారాణి, దారావతు మల్లేశ్, పి.ఏడుకొండలు, ఎం.విజయకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ గెడ్డం ఎలీషా, ఎంపీడీవో సరళకుమారి, ఎంఈవో డి.సుబ్బారావు పాల్గొన్నారు.

◆ టి.నరసాపురం: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో మానవహారం నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హెచ్‌ఎం బీఎల్.స్వామి, మహిళా పోలీస్, అంగన్వాడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ లింగపాలెం: డ్రగ్స్, మత్తు పదార్థాలతో జీవితం నాశనమవుతుందని తహసీల్దార్ నజీముల్లాషా, ఎంపిడీవో కె.వాణి అన్నారు. లింగపాలెంలో మత్తు పదార్థాల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో ఎ.సుందరి, ఎంఈవో రామారావు, వి.ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

◆ జీలుగుమిల్లి: యువత డ్రగ్స్ గంజాయి, వంటి మత్తు పదార్థాలకు బానిస కావద్దని డీఎస్పీ బి.వెంకటేశ్వరావు అన్నారు. సీఐ బి.వెంకటేశ్వరావు, పసుపులేటి రాము, సర్పంచ్ చిర్రి జగదాంబ, ఎంపీడీవో టి.నిఖిల్ మధు శరణ్, తహసీల్దారు ఉదయ్‌నాయక్, ఏపీఎం ఝాన్సీరాణి, ఏపీవో జాన్‌వెస్లీ, ఏఈలు రామాంజనేయులు, ప్రసాద్, ఐసీడీఎస్, ఆశా కార్యకర్తలు, జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

◆ పెదవేగి: మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యానికి చేటని తహసీల్దారు ఎస్డీ భ్రమరాంబ అన్నారు. పెదవేగిలో మానవహారం ఏర్పాటుచేసి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నినాదాలు చేశారు. తాతా సత్యనారాయణ, ఎస్ఐ కె.రామకృష్ణ, ఈవోపీఆర్డీ షరీఫ్, ఏపీఎం ఏసురత్నం, ఏపీవో హేమలత పాల్గొన్నారు.

◆ ఏలూరు క్రైం: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా క్రీడ విభాగంలోని క్రీడారులకు అవగాహన సదస్సులో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడారు. డీసీపీఓ సిహెచ్ సూర్యచక్రవేణి, టూటౌన్ సీఐ అశోక్ కుమార్, ప్యానల్ లాయర్లు బి శ్రీలక్ష్మి, పి రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ ఫ్యాక్టరీని కాపాడుకుందాం

ప్రైవేటీకరణ నిర్ణయం విరమించుకోవాలి : రైతు సంఘం



సమావేశంలో మాట్లాడుతున్న ఫ్యాక్టరీ రైతు సంఘం అధ్యక్షుడు వెంకట్రావు

పెదవేగి, జూన్ 26(ఆంధ్రజ్యోతి) : లాభాలబాటలో నడుస్తున్న పామాయిల్ ప్రాసెసింగ్ యూనిట్ (పామాయిల్ ఫ్యాక్టరీ)ను ప్రైవేట్‌పరం చేయాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఆయిల్‌పామ్ రైతులు డిమాండ్ చేశారు. పెదవేగి పామాయిల్ ఫ్యాక్టరీని ప్రైవేట్‌పరం చేస్తున్నారనే ప్రచారంతో ఆందోళనకు గురైన రైతులు పెదవేగి శివారు సీతాపురం లో గురువారం సమావేశమై పామాయిల్ ఫ్యాక్టరీని ప్రైవేట్‌పరం కాకుండా కాపాడుకుంటామంటూ నినదించారు. ఫ్యాక్టరీ ఏరియా రైతు సంఘం అధ్యక్షుడు ఉండవల్లి వెంకట్రావు మాట్లాడుతూ 35ఏళ్ల చరిత్ర కలిగిన పామాయిల్ ఫ్యాక్టరీని ప్రైవేట్‌పరం చేయాలనే ప్రభుత్వ నిర్ణయం సరైంది కాదన్నారు. ఈ ఫ్యాక్టరీలో వచ్చే నూనె దిగుబడి శాతం ఆధారంగా ధర నిర్ణయించి, రాష్ట్రంలో మిగిలిన ఫ్యాక్టరీల పరిధిలోని పామాయిల్ గెలలకు ధర చెల్లిస్తారని చెప్పారు. ఈ ఫ్యాక్టరీని ప్రైవేట్‌పరం చేస్తే ఆపై ధర నిర్ణయాధికారం ప్రైవేట్ ఫ్యాక్టరీల యాజమా న్యాల చేతిలోకి వెళ్లిపోతుందని, అదే జరిగితే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో ఏకైక ప్రభుత్వరంగ సంస్థ అయిన పెదవేగి పామాయిల్ ఫ్యాక్టరీని ప్రభుత్వ సెక్టారుగానే ఉంచాలని, అప్పుడే ఆయిల్‌పామ్ రైతులకు భవిత ఉంటాయని ఆయన వివరించారు. ఆయిల్‌పామ్ సంఘం నాయకుడు వంకినేని రంగారావు మాట్లాడుతూ ధరను నిర్ణయించే పెదవేగి పామాయిల్ ఫ్యాక్టరీని ప్రైవేట్‌పరం చేస్తే ఆయిల్ పామ్ తోటల మనుగడ దెబ్బతింటుందన్నారు. మద్దతు ధర లేక రైతులు తోటలను తొలగించే ప్రమాదం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ధర నిర్ణయం ప్రైవేట్ సంస్థల చేతుల్లోకి వెళ్తే ఆపై ధర వారి ఇష్టానుసారంగా నిర్ణయించే అధికారంతో మద్దతు ధర మిథ్యగానే మిగులుతుందని, ఈ అంశాల ను దృష్టిలో పెట్టుకుని పెదవేగి పామాయిల్ ఫ్యాక్టరీ ప్రైవేట్‌పరం ఆలోచనను విరమించుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ.వెంకటేశ్వరరావు, ఆయిల్‌పామ్ రైతులు జి.ప్రసాద్, ఉండవల్లి రాము, బొప్పన సుధాకర్, ఈడ్పుగంటి అనిల్, చింతమనేని హనుమంతరావు, కట్నేని కృష్ణప్రసాద్, పర్వతనేని పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



డాక్టరేట్ పట్టాలు సాధించిన అధ్యాపకులతో ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ

గణితంలో ముగ్గురు అధ్యాపకులకు డాక్టరేట్

ఏలూరు అర్బన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఒకే సబ్జెక్టులో ఒకే యూనివర్సిటీ నుంచి ముగ్గురు అధ్యాపకులు డాక్టరేట్‌ను సాధించారు. స్థానిక సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల గణితశాస్త్ర విభాగం అధ్యాపకులు ఎ.దుర్గాదేవి, ఎ.జ్యోతి, గార్లపాటి జ్యోతిలకు చత్తీస్‌ఘడ్ నయా రాయపూర్‌లోని కళింగ విశ్వవిద్యాలయం డాక్టరేట్‌లను ప్రకటించింది. యూనివర్సిటీ రిజిస్ట్రార్ నుంచి గురువారం సమాచారం వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ గురువారం తెలిపారు. ఒకేసారి ముగ్గురు మ్యాథ్స్ లెక్చరర్లకు డాక్టరేట్‌లు రావడంపై కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.సునీలారాణి, సుశీల, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

పెదపాడు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : పెదపాడు సెక్షన్ 33/11 కేవీ ఏపూరు సబ్‌స్టేషన్ పరిధిలో ఏలూరు-కలపర్రు-ఏపూరు ఫీడర్, 33/11 కేవీ కలపర్రు సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఏఈ వై.రాంబాబు గురువారం తెలిపారు. ఏపూరు, అప్పనవీడు, తాళ్లమూడి, కలపర్రు పరిసర గ్రామాలకు అంతరాయం కలుగుతుందన్నారు.

పెదవేగి మండలంలో..

పెదవేగి, జూన్ 26(ఆంధ్రజ్యోతి): కూచింపూడి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో శుక్రవారం ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని వినియోగదారులు సహకరించాలని ఏపీఈపీడీసీఎల్ ఏలూరు ఈఈ కేఎం.అంబేడ్కర్ తెలిపారు.

వేగివాడ ఉపకేంద్రం పరిధిలో వేగివాడ, చక్రాయగూడెం, కె.కన్నాపురం గ్రామాల పరిధిలో వినియోగదారులు సహకరించాలని కోరారు.

జంగారెడ్డిగూడెంలో..

జంగారెడ్డిగూడెం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పేరంపేట రోడ్డు సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ పీర్ అహ్మద్ తెలిపారు. పట్టణంలోని మారుతీనగర్, ఏలూరు రోడ్డు, రామచంద్రాపురం, సూరపురాజు కాలనీ, సాయిబాబా స్థూపం, విజయలక్ష్మి కాలనీ ప్రజలు సహకరించాలని ఈఈ కోరారు.

భీమడోలు మండలంలో..

భీమడోలు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం భీమడోలు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గుండుగొలను, సూరప్పగూడెం, పోలసానపల్లి, భీమడోలు గ్రామాలకు 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

టి.నరసాపురం మండలంలో..

టి.నరసాపురం, జూన్26(ఆంధ్రజ్యోతి): టి.నరసాపురం, మక్కిన వారిగూడెం, బొర్రంపాలెం సబ్‌స్టేషన్స్‌లో వార్షిక మరమ్మతులు, లైన్ల పక్కన చెట్లు తొలగింపు వలన ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని డీఈ ఫీర్ అహ్మద్‌ఖాన్ ఆయన తెలిపారు. ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.





జంగారెడ్డిగూడెం పట్టణం, లింగపాలెం మండలాల్లో వృద్ధులకు రేషన్ అందిస్తున్న సిబ్బంది

వృద్ధులకు ఇంటి వద్దే రేషన్ పంపిణీ

జంగారెడ్డిగూడెం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో 65 ఏళ్ల వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో మంచం ఉన్న వారి ఇళ్ల వద్దకే బియ్యం, పంచదార పంపిణీ చేస్తున్నట్లు సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ జి.వెంకటేశ్వరరావు తెలిపారు. రూరల్ గ్రామాల్లో 37 రేషన్ షాపులు, పట్టణంలోని 17 రేషన్ షాపుల పరిధిలో వృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకే వెళ్లి గురువారం రేషన్ పంపిణీ చేసినట్లు తెలిపారు.

● లింగపాలెం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో వృద్ధులు, దివ్యాంగులకు తహసీల్దార్ నజీముల్లాషా ఆధ్వర్యంలో గురువారం బియ్యం, రేషన్ సరుకులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 2,398 మంది దివ్యాంగులు, వృద్ధులు ఉన్నారని తెలిపారు. వారందరికి ప్రతినెలా 26 నుంచే ముందుగానే రేషన్ సరుకులను అందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. వారి ఇంటివద్దకే రేషన్ సరుకులు తీసుకువచ్చి అందిస్తామని తెలిపారు. రేషన్ సరుకులను ఇంటికి తీసుకువచ్చి అందిస్తుండడంతో పలువురు దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

తప్పిపోయిన పిల్లల అప్పగింత



పిల్లలను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న టూటౌన్ ఎస్ఐ రాజా

ఏలూరు క్రైం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): తమ పిల్లలు తప్పిపోయారని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో గంట వ్యవధిలోనే ఆచూకీ కనుకొని తల్లిదండ్రులకు అప్పగించారు. ఏలూరు నగరంలో చేపల తూము సెంటర్ వద్ద నివాసం ఉంటున్న వెంకటరావు కుమారులు బజంత్రి కుమార్ మణికంఠ (9), బజంత్రి కుమార్ సోను ఈక్షిత్ (11) అకస్మాత్తుగా కనిపించకుండా పోయినట్లు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ మధు వెంకట రాజా, హెడ్‌కానిస్టేబుల్ రవి, సిబ్బంది గాలింపు చర్యలు ప్రారంభించారు. వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేసి చిన్నారులను గుర్తించి తల్లిదండ్రులకు గురువారం రాత్రి అప్పగించారు. ఈ సందర్భంగా వెంకటరావు తన పిల్లలను సురక్షితంగా అప్పగించిన పోలీసు అధికారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టర్ ఏడాది పాలనపై అభినందనలు

ఏలూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): కలెక్టర్‌గా కె.వెట్రిసెల్వి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, ఏలూరు తాలూకా అధ్యక్షుడు గొన్నూరి శ్రీధర్‌రాజు, ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులు, కేఎస్ఆర్ మోహన్ గురువారం పూలమొక్క ఇచ్చి అభినందించారు. సంవత్సరకాలంలో ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలు పరిష్కరించారని చోడగిరి శ్రీనివాస్ అన్నారు. కలెక్టర్ స్పందిస్తూ అందరి సహాయ సహకారాలు ఎప్పుడు జిల్లా యంత్రాంగానికి అందించి ప్రజలకు అందుబాటులో ఉంటూ జిల్లా అభివృద్ధి తోడ్పాటు అందించాలని కోరుతూ ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పేద విద్యార్థులకు 500 నోట్‌బుక్స్‌ని ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ పక్షాన కలెక్టర్ వెట్రిసెల్వి అందచేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.



భీమడోలు హైవేపై స్టాపర్ డ్రమ్ములు ఏర్పాటు చేస్తున్న పోలీసులు

రహదారిపై ప్రమాదాల నివారణ చర్యలు

భీమడోలు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : రహదారి పై ప్రయాణించే వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని భీమడోలు సీఐ యుజె విల్సన్, ఎస్ఐ సుధాకర్ సూచించారు. భీమడోలు పోలీసుల ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణకై గుర్తించిన హైవేపై బ్లాక్ స్పాట్ వద్ద వేగ నియంత్రణకు రేడియం స్టిక్కర్ స్టాపర్ డ్రమ్ములు ఏర్పాటు చేశారు. హైవేపై 36 డ్రమ్ములను ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఏడీఏ సుబ్బారావు బాధ్యతల స్వీకారం



చింతలపూడి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ సహాయ సంచాకులుగా వై.సుబ్బారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఏలూరు సబ్ డివిజన్ నుంచి బదిలీపై చింతలపూడి వచ్చినట్లు తెలిపారు. రైతుల అభివృద్ధి.. సంతోషమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. వ్యవసాయం లాభసాటిగా ఉండేవిధంగా రైతులకు తోడ్పడతానని, ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటానని తెలిపారు.



ద్వారకాతిరుమలలో శివ కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నేత్రపర్వం.. శివ కల్యాణం

ద్వారకాతిరుమల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): చిన వెంకన్న క్షేత్ర పాలకుడు శివుని ఆలయంలో స్వామివారి కల్యాణం గురువారం నేత్ర పర్వంగా జరిగింది. ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని జరిగిన కల్యాణ తంతు భక్తులను అలరించింది. ఆలయ ముఖమండపంలో ఏర్పాటు చేసిన వేదికపై గంగా, పార్వతీ సమేత శివయ్య కల్యాణమూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకారం చేశారు. శుభముహూర్త సమయంలో వధూవరుల శిరస్సులపై జీలకర్ర బెల్లం ధరింపచేసి మాంగల్య ధారణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వృద్ధ కళాకారులకు రూ.6 వేలు పింఛన్ ఇవ్వాలి

టి.నరసాపురం, జూన్26(ఆంధ్రజ్యోతి): వృద్ధ కళాకారులకు రూ.ఆరు వేలు పింఛన్ ఇవ్వాలని ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ టీవీఎస్ రాజు, సీనియర్ బుర్రకథ కళాకారుడు వీరమల్ల సత్యనారాయణ కోరారు. గురువారం వారు మాట్లాడుతూ సకల జనానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం కళాకారుల వైపు చూడకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు టీడీపీ మండల కమిటీ ఎన్నికలు

కైకలూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): టీడీపీ మండల కమిటీ ఎన్నికలను శుక్రవారం సాయంత్రం 4 గంటలకు కైకలూరు సీతారామ ఫంక్షన్ హాలులో ఎన్నికల పరిశీలకులు ఆధ్వర్యంలో జరుగుతాయని పార్టీ మండల అధ్యక్షుడు పెన్మెత్స త్రినాధరాజు తెలిపారు. గ్రామస్థాయి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్‌లు, యూనిట్‌లు, కో-యూనిట్ సభ్యులు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

జూద క్రీడలు నిర్వహిస్తే చర్యలు

ఆగిరిపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కె. శుభశేఖర్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న జూద క్రీడలపై ఇప్పటికే దృష్టి సారించి కేసులు నమోదు చేశామన్నారు. జూద క్రీడలపై 94407 96444 కు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



రొయ్యల వ్యర్థ రవాణా పాయింట్ వద్ద బ్లీచింగ్ చల్లిస్తున్న అధికారులు

రొయ్య వ్యర్థాలను రవాణా చేస్తే కఠిన చర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కలిదిండి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): పందుగప్పలకు ఆహారంగా రొయ్యల వ్యర్థాలను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసు కుంటామని ఫిషరీఫ్ ఏడి రాజ్ కుమార్ హెచ్చరించారు. ఆంధ్రజ్యోతి లో గురువారం 'యథేచ్ఛగా రొయ్యల వ్యర్థాల రవాణా' శీర్షిక ప్రచురితమైన కథనానికి ఫిషరీష్, రెవెన్యూ అధికారులు స్పందించారు. మట్టగుంటలో రొయ్యల వ్యర్థాలను రవాణా చేస్తున్న పాయింట్ వద్దకు అధి కారులు వెళ్లి పరిశీలించారు. తీవ్ర దుర్వాసన వెద జల్లటంతో బ్లీచింగ్ చల్లించారు. ఇకపై రొయ్యల వ్యర్థాలను రవాణా చేస్తే వ్యాన్లను సీజ్ చేసి పోలీసులకు అప్పగిస్తామని తెలిపారు.



చాట్రాయిలో వరినాట్లు వేస్తున్న బెంగాల్ కూలీలు

బెంగాల్ కూలీలతో వరి నాట్లు

చాట్రాయి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం చాట్రాయి గ్రామ పరిధిలో బెంగాల్ కూలీలు వరినాట్లు వేస్తున్నారు. చాట్రాయిలో బోర్ల కింద ఖరీఫ్ వరినాట్లు గురువారం మొదలయ్యాయి. కొన్నేళ్ల నుంచి ఖరీఫ్ సీజన్‌లో సుమారు 100 నుంచి 150 మంది బెంగాల్ కూలీలు మండలానికి వచ్చి వరి నాట్లు వేస్తున్నారు. గ్రామాల్లో కూలీల సంఖ్య బాగా తగ్గిపోవడం వల్ల రైతులు బెంగాల్ కూలీలతో నాట్లు వేయించుకుంటున్నారు. తాళ్ళతో వరసలు పట్టి వరినాట్లు వేస్తుండటం వల్ల నారు తక్కువ పడుతున్నదని, ఎరువులు పురుగు మందులు చల్లటానికి అనుకూలంగా ఉంటున్నదని దోమపోటు తగ్గిందని రైతులు చెపుతున్నారు. దాదాపు రైతులందరూ బెంగాల్ కూలీలతో నాట్లు వేయించటానికి ఆసక్తి చూపిస్తున్నారు. బెంగాల్ కూలీలు ఉదయం 6 గంటలకు పనిలో దిగి సాయంత్రం 6 గంటల వరకు నాట్లు వేస్తున్నారు. 11 మంది జట్టు రోజుకు 2.5 ఎకరాలు నాట్లు వేస్తున్నారని అదే మన కూలీలు 11 మంది రోజుకు ఎకరం మించి నాట్లు వేయలేరని రైతులు చెపుతున్నారు.

30న కైకలూరులో జాబ్‌మేళా

కైకలూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): ఈ నెల 30వ తేదీ ఉదయం 10 గంటల నుంచి కైకలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్. జితేంద్రబాబు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ సూచనల మేరకు జాబ్‌మేళా నిర్వహిస్తు న్నామన్నారు. ఈ జాబ్‌మేళాకు వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని 705 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకా శాలు కల్పిస్తామన్నారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీ.ఫార్మసీ, డీ.ఫార్మసీ, పీజీ, బీటెక్ విద్యార్హతలు ఉన్న 18 నుంచి 35 ఏళ్ల లోపు అభ్యర్థు లు అర్హులన్నారు. అభ్యర్థులు తమ బయోడేటా, సర్టిఫికెట్ల కాపీలతో హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 62811 19575, 62761 40314, 96525 03799 నెంబర్లు, టోల్‌ఫ్రీ నెంబర్ 99888 53335 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

పూర్తిస్థాయిలో డ్రెయిన్ల అభివృద్ధి : ఈఈ

కైకలూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): డ్రైన్ల ఆధునీకరణ పూర్తిస్థాయిలో నిర్వహించి ముంపు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్‌బాబు అన్నారు. గురువారం కైకలూరు మండలంలోని పెద కొమ్మిలేరు, పుల్లవ, వార్లకోడు డ్రైన్లను ఆయన పరిశీలించి మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో మురుగు కాలువల ప్రక్షాళన కోసం ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ రూ.40లక్షల వ్యయంతో ఉచితంగా పంటుని అందించడం అభినందనీయమన్నారు. డ్రైనేజీ శాఖ ద్వారా అందించాల్సిన సహాయసహకారాలను పూర్తిస్థాయిలో అందిస్తామని మిగిలిన డ్రైన్లను ఇదేవిధంగా అభివృద్ధి చేయాలని డీసీ ఛైర్మన్లకు సూచించారు. డీసీ ఛైర్మన్లు పొత్తూరి వాసురాజు, పసలపూడి నాని, సురేష్, పేటేటి సత్యనారాయణ, పెద్దిరాజు, డ్రైనేజీ డీఈ శిరీష తదితరులు పాల్గొన్నారు.

రహదారి ఆక్రమణను తొలగించాలని వినతి

చాట్రాయి, జూన్ 26(ఆంధ్రజ్యోతి): సూరంపాలెంలో వ్యవసాయ భూములకు వెళ్ళే రోడ్డు ఆక్రమణను తొలగించాలని కోరుతూ గురువారం రైతులు తహసీల్దార్ ఈశ్వరరావుకు, ఏఎస్సై మాధవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ములగలపాటివారిగూడెంకు చెందిన వ్యక్తికి అక్కడ భూమి లేకపోయినా, వ్యవసాయ భూములకు వెళ్ళే రొడ్డును ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకుని నివశిస్తున్నాడని, ఆక్రమణలు పరిశీలించి తొలగించాలని కోరారు. తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, టీడీపీ నాయకుడు నక్కా రాము రైతులు పాల్గొన్నారు.

డేంజర్‌లో డిగ్రీ !

(5వ పేజీ తరువాయి)

వారు ఎక్కువగా ఇంటర్ తర్వాత ఇతర వృత్తులు నేర్చుకుంటూ వేరేచోట జీతానికి పనిచేస్తూ దూరవిద్య ద్వారా డిగ్రీ చదివేందుకు ఇష్టపడుతున్నారు. దీంతో చాలా డిగ్రీ కళాశాలలు రెగ్యులర్ డిగ్రీతోపాటు దూర విద్యా కోర్సులకు వారి కళాశాలల్లో అడ్మిషన్స్ తీసుకుంటున్నారు. వాటి ద్వారా ఏటా దూరవిద్యలో రెండు వేలకు పైగా విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేస్తున్నారు. మరోవైపు జూన్ నెల ముగుస్తున్నా.. ఇప్పటికీ అడ్మిషన్లు మొదలు కాకపోవడంపైన ఆందోళన వ్యక్తమవుతోంది.

ఆ రెండు గ్రూపులకే డిమాండ్..


బీఏ, బీకాం, బీఎస్సీ, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ కంప్యూటర్స్, బీఏ హిస్టరీ వంటి 70 వరకూ బ్రాంచిలు ఉన్నాయి. అన్నింటిలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ బీకాం కంప్యూటర్స్ కోర్సులకే అధిక డిమాండ్ ఉంది. మిగిలిన బ్రాంచిల్లో చేరేందుకు విద్యార్థులు ముందుకు రాకపోవడంతో వాటికి ప్రాధాన్యత సన్నగిల్లింది. ఆ కోర్సులకు ఏడాదికి రూ.20 వేలు చొప్పున మూడేళ్లకు రూ.60 వేలు ఖర్చవుతోంది.

అఖండ గోదావరి పరవళ్లు !

(5వ పేజీ తరువాయి)

గొరగనమూడిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వామి జ్ఞానానంద వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసి వృద్ధులకు తోడూ నీడగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో బొమ్మూరులో ఏర్పాటుచేసిన సైన్స్ మ్యూజియానికి స్వామి జ్ఞానానంద పేరును డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రతిపాదించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	122, 131, 142
చికెన్ విత్ స్కిన్	234
చికెన్ స్కిన్‌లెస్	244

నెక్ కోడి గుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.475



ర్యాలీలో పాల్గొన్న మంత్రి సారథి





కైకలూరు.. ముదినేపల్లిలో మాదక ద్రవ్యాలు సేవించవద్దంటూ ర్యాలీలు

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

నూజివీడు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలతో భవిష్యత్ నాశనమౌతుందని వాటి నివారణకు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. గురువారం నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూజివీడులో అవగాహన ర్యాలీని ప్రారంభించి నూజివీడు సబ్ కలెక్టర్ బి. స్మరణ్‌రాజ్‌తో కలిసి మంత్రి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగంతో యువత భవిష్యత్ నాశనమౌతుందన్నారు. డ్రగ్స్ సరఫరా చేసే వారి సమాచారాన్ని అధికారులకు తెలపాలన్నా రు. ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ, తదితర శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

●మత్తు పదార్థాలకు బానిసలైతే కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం. శివపార్వతి అన్నారు. నూజివీడు మెటాస్ నర్సింగ్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. డ్రగ్స్ అమ్మినా, వినియోగించినా నేరమన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మన్నెం రమేష్, మాజీ అధ్యక్షుడు ఇందుపల్లి సత్యప్రకాష్ పాల్గొన్నారు.

నూజివీడు టౌన్: త్రివిధ పాఠశాల, కళాశాల విద్యార్థులు మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ నూజివీడు పురవీధుల్లో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎస్. శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముసునూరు: మాదకద్రవ్యాలకు అలవాటు పడితే ఆరోగ్య సమస్యలు తలెత్తి తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని హెచ్ఎం రామకృష్ణారావు అన్నారు. గురువారం మాదకద్రవ్యాలపై రమణక్కపేట జడ్పీ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. హెచ్ఎం మాట్లాడుతూ మాదకద్రవ్యాల వలన ఆకలితోపాటు జ్ఞాపకశక్తి తగ్గుతుందన్నారు. నిద్ర లేమి, మానసిక ఒత్తిడి, కాళ్ళు చేతులు వణకడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. పీడీ వాకా నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కైకలూరు: యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాలను పాడు చేసుకోవద్దని కైకలూరు టౌన్, రూరల్ సీఐలు పి. కృష్ణ, వి. రవి కుమార్ అన్నారు. గురువారం కైకలూరు వైవీ ఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, పోలీసులు, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులతో కలిసి ర్యాలీ చేశారు. యువత మత్తుపదార్థాలు సేవిస్తున్నట్టు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించాలన్నారు. తహసీల్దార్ ఇబ్రహీం, ఎంపీడీవో ప్రకాశరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వై శ్రీలత, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాంబాబు, సీడీపీవో దీప్తి పాల్గొన్నారు.

ముదినేపల్లి: మాదక ద్రవ్యాలు వినియోగించవద్దంటూ గురువారం ముదినేపల్లిలో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ లతీఫ్ పాషా, ఎంపీడీవో వై.రామకృష్ణ, ఎస్ఐ వీరభద్రరావు, డిప్యూటీ ఎంపీడీవో అశోక్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పోలీసు సిబ్బంది, విజయ ఫార్మసీ కళాశాల విద్యార్థులు పాల్గొని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ వినయ్ కుమార్, వికాస్ కళాశాల కరస్పాండెంట్ మదన్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి: మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టడం అందరి బాధ్యత అని కైకలూరు జూనియర్ సివిల్ జడ్జి ఎం. శివకిరణ్ అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో మండవల్లి జడ్పీ హైస్కూల్లో గురువారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్యానెల్ లాయర్లు పి. పవన్‌కాంత్, డి. శివప్రసాద్, న్యాయవాది సీహెచ్ వెంకటప్పయ్య, హెచ్ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బూత్ లెవల్ ఏజెంట్ల నియామకం

ముదినేపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): పోలింగ్ స్టేషన్ల వారీగా బూత్ లెవల్ ఏజెంట్ల నియామక ప్రక్రియను అధికారులు చేపట్టారు. ఇక ముందు బీఎల్‌వోలతోపాటు బీఎల్ఏలు కూడా అధికారిక గుర్తింపుతో ఉంటారు. ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల తరపున ఒక్కో పోలింగ్ బూత్‌కు ఒక ఏజెంట్‌ను నియమిస్తారు. తమ పార్టీ తరపున బూత్ లెవల్ ఏజెంట్‌ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు సిఫార్సు చేయాల్సి ఉంటుందని, తాము వారికి గుర్తింపు కార్డులు ఇస్తామని ముదినేపల్లి మండల తహసీల్దార్ లతీఫ్ పాషా తెలిపారు. మండ లంలోని 62 పోలింగ్ బూత్‌లకు అన్ని గుర్తింపు పొంది న రాజకీయ పార్టీల తరపున ఒక్కో బూత్ లెవల్ ఏజెం ట్‌ను నియమించేందుకు ఆయా పార్టీల నుంచి వివరా లను సేకరిస్తున్నట్టు తహసీల్దార్ తెలిపారు. ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందే ఈ బూత్ లెవల్ ఏజెంట్లు భవిష్యత్‌లో ఎన్నికలకు సంబంధించి నిర్వహించే సమావేశాల్లో ఆయా పార్టీల తరపున పాల్గొంటారు.

షూటింగ్‌లో నృసింహ ప్రతాప్ అప్పారావు ప్రతిభ



నూజివీడు టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నూజివీడు మాజీ శాసనసభ్యుడు మేకా అప్పారావు మనవడు మేకా జై నృసింహ ప్రతాప్ అప్పారావు తెలంగాణ రాష్ట్రస్థాయి స్మాల్ బోర్ షూట్ గన్ షూటింగ్ పోటీల్లో రెండు బంగారు పతకాలను సాధించాడు. బుధవారం హైద్రాబాదులో నిర్వహించిన పోటీల్లో పతకాలను సాధించడంతో నూజివీడుకి చెందిన పలువురు అభినందనలు తెలిపారు.

రూ. 7 లక్షల ఎల్‌వోసీ అందించిన మంత్రి

చాట్రాయి, జూన్ 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆరుగొలనుపేట గ్రామానికి చెందిన ఇజ్జిగాని జ్యోతి అనారోగ్యంతో విజయవాడ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పేద కుటుంబానికి చెందిన ఈమెకు మెరుగైన వైద్యం కోసం సాయం అందించాలని మంత్రి పార్థసారథిని మండల టీడీపీ అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు విన్నవించగా స్పందించిన మంత్రి సీఎంఆర్ఎఫ్ నుంచి రూ. 7 లక్షల ఎల్‌వోసీని గురువారం నూజివీడులో రోగి భర్త రమేష్‌కు మంత్రి అందజేశారు. ఆపద సమయంలో ఆదుకున్న మంత్రి సారథికి రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా సాధికారతతో సుపరిపాలన

నూజివీడు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారతతో సుపరిపాలన సాధ్యమని నూజివీడు డీఎల్డీవో వెంకటరత్నం అన్నారు. నూజివీడు ఎంపీడీవో సమావేశ మందిరంలో మహిళా సర్పంచ్‌లకు గ్రామ పాలనలో పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. నూజివీడు నియోజకవర్గ పరిధిలోని నూజివీడు, చాట్రాయి, ముసునూరు, ఆగిరిపల్లి మండలాల్లోని మహిళా సర్పంచ్‌లకు అవగాహన కల్పించారు. నూజివీడు ఎంపీడీవో చెన్న రాఘవేంద్రనాథ్, రిసోర్స్ పర్సన్లు కె. జోగేశ్వరరావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆప్కాబ్ ఛైర్మన్‌ను కలసిన టీడీపీ నేతలు

ముదినేపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులును ముదినేపల్లి మండలం బొమ్మినంపాడు సర్పంచ్ దారం సుధ, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు ఇంటి రామచంద్రరావు, టీడీపీ నాయకులు బోడావుల మాతరామకృష్ణ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఏలూరులోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయంలో ఆయనను కలసి పీఏసీఎస్‌ల పురోగతికి కృషి చేయాలని కోరారు.

వారాహి నవరాత్రులు ప్రారంభం

మండవల్లి, జూన్ 26(ఆంధ్రజ్యోతి): మండవల్లిలోని శ్రీ విజయదుర్గా ఆలయంలో వారాహి అమ్మవారి నవరాత్రులు ఘనంగా ప్రారంభించారు. ఆలయ పండితులు చాగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం మహిళలు పూజలు చేశారు. అమ్మవారికి 108 కలశాల జలంతో అభిషేకాలు చేశారు.

నట్టల నివారణ మందు పంపిణీ

చాట్రాయి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు వాడితే ఆరోగ్యంగా ఉంటాయని పశు వైద్యాధికారులు డాక్టర్ శివ నాగేంద్ర, డాక్టర్ ఎస్. వర్మ అన్నారు. మండలంలోని చాట్రాయి, చిత్తపూరు గ్రామాలలో గురువారం జీవాల యజమానులకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. పశు వైద్య సిబ్బంది ప్రవీణ్‌కుమార్, అచ్యుతరావు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా 2047 విజన్ ప్రణాళికలు

నూజివీడు నియోజకవర్గ విజన్ డెవలప్‌మెంట్ ప్లాన్ ఆవిష్కరణలో మంత్రి సారథి



మాట్లాడుతున్న మంత్రి పార్థసారథి

నూజివీడు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాల సాధనలో భాగంగా ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా నూజివీడు నియోజకవర్గ డివిజన్ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను రూపొందించినట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గురువారం నూజివీడు రోటరీ కళ్యాణ మండపంలో జిల్లా, నియోజకవర్గ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కింద నూజివీడు నియోజకవర్గ విజన్ డెవలప్‌మెంట్ ప్లాన్ ఆవిష్కరణ - చర్చ - సమాలోచన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నూజివీడు నియోజకవర్గస్థాయిలో అభివృద్ధి పనులకు సంబంధించి రాష్ట్రస్థాయిలో రాష్ట్ర విజన్ యాక్షన్ ప్లాన్, జిల్లా స్థాయిలో జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్, నియోజకవర్గ స్థాయిలో నియోజకవర్గ విజన్ ప్లాన్‌ను రూపొందించడం జరిగిందన్నారు. అందరి సహకారంతోనే స్వర్ణాంధ్ర - 2047 విజన్ ప్రణాళిక అమలు సాధ్యమన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ళ విధ్వంస పాలనలో 20 ఏళ్ళు వెనక్కి వెళ్లిన రాష్ట్రాన్ని విజనరీ సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలో స్వర్ణాంధ్రగా మార్చుకోవలసిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతంలో అధికంగా ఉన్న వ్యవసాయం, ఉద్యాన, పర్యాటక, మత్స్యరంగాలను మరింత విస్తరించవచ్చని, అన్ని వర్గాల సూచనలు తీసుకొని సమగ్ర ప్రణాళికను రూపొందిస్తే రాబోయే 22 ఏళ్ళలో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. నూజివీడు నియోజకవర్గంలోని కాట్రేనిపాడు ఎస్ఎస్‌పి వేంపాడు కాలువ పనులకు అవసరమైతే తన సొంత సొమ్ము రూ.30 లక్షలతో తవ్విస్తానని మంత్రి చెప్పారు. నూజివీడు నియోజకవర్గంలో ఉపాధి పథకం కింద రూ.30.12 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.3.55 కోట్లతో గోకులం షెడ్లు నిర్మించామన్నారు. నూజివీడు ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1.75 కోట్లు కేటాయించిందన్నారు. జేజేఎం కింద రక్షిత మంచినీటి వసతి కోసం రూ.3.55 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. నాబార్డు నిధులు నుంచి రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రోడ్లు అభివృద్ధి కోసం రూ.5 కోట్లు కేటాయించిందన్నారు. నూజివీడు పట్టణ మంచినీటి అవసరాలు తీర్చడం కోసం అమృత-2 పథకం కింద వెల్వడం నుంచి ఈదర వరకు పైపులైన్ నిర్మాణం కోసం రూ.13.22 కోట్లు కేటాయించామన్నారు. బోర్వంచ పంచాయితీ పరిధిలోని కొన్నగుంట వద్ద డ్రైన్ నిర్మాణం కోసం డీఎంఎఫ్ నిధుల నుంచి కోటి రూపాయిలు, నూజివీడు రూరల్ మండలంలో మంచినీటి సౌకర్యాల కోసం డీఎంఎస్ నిధుల నుంచి రూ.29 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ నిధుల నుంచి స్కూల్ కాంపౌండ్ వాల్స్, అదనపు తరగతుల నిర్మాణం కోసం రూ.2.22 కోట్లు, నూజివీడు నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుఎస్, మైనార్టీ విద్యార్థుల కోసం స్కాలర్‌షిప్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుంచి రూ.9.91 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఉపాధి పథకం కింద నూజివీడు నియోజకవర్గంలో 20 లక్షలకు మించి పని దినాలు కల్పించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు కింద ఏడాది కాలంలో రూ.170 కోట్లు వివిధ రూపాల్లో పెన్షన్లు అందించామన్నారు. అదేవిధంగా వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 360 మందికి రూ.2.25 కోట్లు, ఎల్ఓసీల కింద 48 మందికి రూ.93 లక్షలు వెరసి రూ.3.19 కోట్లు అందించడం జరిగిందన్నారు. సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ బి స్మరణ్‌రాజ్, డీఎఫ్‌వో శుభం, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ దామోదర నాయుడు, డీఆర్‌డీఏ పీడీ ఆర్. విజయరాజు, గొర్రెలు, మేకలు కార్పొరేషన్ అదనపు డైరెక్టర్ సూర్యకుమారి, నూజివీడు సీపీడీపీ నోడల్ ఆఫీసరు, జడ్పీ సీఈవో ఎం. శ్రీహరి, ఎల్‌డీఎం డి. నీలాద్రి, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గృహ సంపర్క్ అభియాన్‌ను జయప్రదం చేయాలి

ముదినేపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలపై పార్టీ చేపట్టిన ఇంటింటి ప్రచారం (గృహ సంపర్క్)కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీజేపీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం పెయ్యేరు ఆటో నగర్‌లోని పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షురాలు సత్యవేలు నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం నుంచి మండలంలో ప్రారంభం కానున్న ప్రచారంలో మోదీ పాలన ఆదర్శవంతంగా సాగిన తీరును అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామీణ ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. మండల పార్టీ నాయకులు వత్తుమిల్లి ప్రసాద్, పసుపులేటి నరసింహారావు, మేలిమి చిట్టిబాబు, బండారు పాండురంగారావు, మీసాల సత్యనారాయణ, కొల్లిపర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల కేటాయింపుపై వాగ్వాదం

వాడీవేడిగా మునిసిపల్ కౌన్సిల్ సమావేశం



కౌన్సిలర్ల వాగ్వాదం (ఇన్‌సెట్) మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్

నూజివీడు టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నూజివీడు మున్సిపల్ పరిధిలో వివిధ వార్డుల్లో అభివృద్ధి పనుల కేటాయింపునకు సంబంధించి నూజివీడు మున్సిపల్ సమావేశం రసాభాసగా మారింది. నూజివీడు మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి పనుల కేటాయింపునకు సంబంధించి కౌన్సిలర్లకు కనీసం సమాచారం ఇవ్వలేదని వైసీపీ కౌన్సిలర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. దీంతో గత వైసీపీ ప్రభుత్వంలో ప్రతిపక్ష టీడీపీ కౌన్సిలర్ల వార్డుల్లో మీరే విధంగా వ్యవహరించారు? ఒక్క అభివృద్ధి పని కూడా కేటాయించలేదు? టీడీపీ ప్రభుత్వంలో మాత్రం ప్రతి వార్డుకు సమన్యాయం చేయడం జరిగిందని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, ఇతర కౌన్సిలర్లు ఎదురు దాడికి దిగారు. దీంతో ఛైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ కల్పించుకుని గతంలో జరిగిన దానిని తవ్వుకోవడం భావ్యం కాదని భవిష్యత్తులో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చను కొనసాగిద్దామంటూ కౌన్సిలర్లుకు సర్ది చెప్పడంతో వాద ప్రతివాదనలు సద్దుమణిగాయి. టీడీపీ అధికారం చేపట్టిన సమయంలో నూజివీడు పారిశుధ్య నిర్వహణ చాలా బాగుండేదని నేడు ఎక్కడి చెత్త అక్కడే ఉందని, అధికారులకు ఫోన్ చేస్తే స్పందించడం లేదంటూ మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ పారిశుధ్య నిర్వహణ, కల్వర్టు నిర్మాణంపై చర్చ సాగింది. మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆక్వా ఉక్కిరి బిక్కిరి..



చనిపోయిన చేపలు

- వాతావరణ మార్పులతో చేప,రొయ్య రైతులు విలవిల
- ఆక్సిజన్ అందక తేలుతున్న చేపలు
- పెట్టుబడులు రావంటూ రైతుల ఆందోళన

కలిదిండి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభా వంతో వాతావరణంలో మార్పులతో చెరువుల్లో చేపలు ఆక్సిజన్ అందక విలవిలాడు తున్నాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నాలుగు రోజులుగా ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు పడటంతో చెరువుల్లో నీరు చల్లబడి ఆక్సిజన్ కొరత ఏర్పడి చేపలు నీటిపై తేలాడుతున్నాయి. అంతేకాక పలు గ్రామాల్లో చెరువుల్లో చేపలు మృత్యువాత పడుతున్నాయి. కొండంగి గ్రామంలో ఓ రైతుకి చెందిన 60 ఎకరాల చెరువులో ఆక్సిజన్ లోపించి రూ.1.20 కోట్ల విలువ గల చేపలు చనిపోయాయి. కలిదిండి పరిసర గ్రామాల్లో చెరువుల్లో చెదురు మదురుగా చేపలు మృత్యు వాత పడుతున్నాయి. కలిదిండి మండ లంలో 25 వేల ఎకరాల్లో చేపల సాగు చేస్తున్నారు. ఉద యాన్నే చెరువుల్లో చేపలు పైకి తేలాడంతో చెరువుల్లో బోటులను తిప్పుతూ ఆయిలింజన్లతో నీటిని రీసైక్లింగ్ చేస్తున్నారు. పెదలంక, మూల్లంక, భాస్కరావుపేట, సానారుద్రవరం, సంతోషపురం, మట్టగుంట, గుర్వాయి పాలెం, కొత్తూరు గ్రామాల్లోని చెరువుల్లో చేపలు నీటిపై తేలాడుతూ వందల సంఖ్యలో చేపలు చనిపోతున్నాయి. రైతులకు కంటిమీద కునుకు ఉండటం లేదు. ఎకరానికి రూ.2 లక్షలకుపైగా పెట్టుబడి పెట్టారు. వేలాది రూపాయలు విలువైన ఖరీదైన మందులను చల్లుతు న్నారు. విద్యుత్ కోత విధిస్తే ప్రత్యామ్నాయంగా అద్దె జనరేటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చేపలు చేతికి వస్తాయోరావోనని ఆందోళన చెందుతున్నారు.

నివారణ చర్యలు :

చేపల చెరువుల్లో ఆక్సిజన్ కొరత నివా రణకు హైడ్రోజన్ పెరాక్సైడ్ చల్లాలని మండల మత్స్యశాఖాధికారి రవికుమార్ తెలిపారు. ఎకరానికి కిలో చొప్పున ఈ మందు పిచికారీ చేయాలన్నారు. చెరువుల్లో ఏరియేటర్లు తిరుగుతుండాలన్నారు. ఉదయాన్నే చెరువుల్లో ఆయిలింజన్లతో నీటిని రీసైక్లింగ్ చేయాలి. మేతలు తక్కువగా వేయాలి. ఆక్సిజన్ టాబ్లెట్లు తగు మోతాదులో వేయాలన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి



రవీంద్ర (ఫైల్)

నూజివీడు టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన నూజివీడు కొత్తపేటలో చోటుచేసుకుంది. మృతుడి మేన మామ నెరుసు నాగేశ్వరరావు వివరాలు ప్రకారం నూజివీడుకు చెందిన పి. రవీంద్ర (20) తన మేనమామ నాగేశ్వరరావుతో కలిసి నూజివీడులో ఉంటున్నాడు. బుధవారం స్థానికులతో వివాదం ఏర్పడటంతో వారు రవీంద్రపై దాడి చేసి, పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టడంతో పోలీసులు రవీంద్రను అదుపులోకి తీసుకుని తిరిగి విడిచిపెట్టారు. ఈ క్రమంలో తీవ్ర భయాందోళనకు గురైన రవీంద్ర అతని మేనమామ గురువారం ఉదయం అల్పాహారం తీసుకునేందుకు బయటకు వెళ్ళి తిరిగి వచ్చేసరికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని స్వాధీనపరుచుకున్న నూజివీడు పట్టణ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం స్వాధీనం.. ఇద్దరి అరెస్టు

నూజివీడు టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నూజివీడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ పరిధిలో నిర్వహించిన దాడుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి నుంచి 20 సీసాల అనధికార మద్యాన్ని స్వాధీనపరుచుకున్నట్టు ఎక్సైజ్ సీఐ ఎ. మస్తానయ్య తెలిపారు. ముసునూరు మండలం చెక్కపల్లికి చెందిన మన్యం నాగ దుర్గారావు వద్ద 8 మద్యం సీసాలను, చాట్రాయి మండలం పోతనపల్లికి చెందిన బానపోతు సోమ్లా నాయక్ వద్ద 12 మద్యం సీసాలను స్వాధీనపరుచుకొని ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు మస్తానయ్య తెలిపారు.